REG No M 2185 REG No N45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

# గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు—దక్కను

GOLKONDA PATRIKA.

HYDERABAD Dn

10312 5

సంపుటము ౫ ప్రమోదూతనామసంవత్సర ఆషాఢ బ॥ ౯ శనివారము 19—7—30 సంచిక ౫౭

# ఆచార్య రాయిగారి హితోపదేశము

“నేనుస్వదేశిని. స్వదేశత్వము నామతము”

విశ్వవిద్యాలయములు నిరుద్యోగుల సృష్టించుచున్నవి యువజనులుకళాశాలల కేగుటకన్న తోళ్లపరిశ్రమలు మున్నగునవి స్థాపించుటుత్తమము

ధనవంతమగు ఇంగ్లండె దుర్వ్యయమునకుతగకున్న బీదభారతదేశము గూర్చి నింకేమి చెప్పవలయును?

ఆచార్య ప్రఫుల్లచంద్ర రాయిగారు మద్రాసు నగరములో స్వదేశీవస్తు ప్రదర్శనమును తెరచుచు దిగువవిధముగ నుపన్యసించిరి:—

వంగదేశమునందు నాణ్యమగు వస్త్రములు తయారగుచుండెను. ఈదేశమునకు సరిపోగ మిగిలినవి విదేశములకుపంపుచుండెను. స్త్రీలు తీరికకాలమందు నూలు తీయుచుండిరి. ఇంగ్లండునకు ప్రథమసారి మస్లిను (Musli n) లు గొంపోయినప్పుడు అనగా ౧౬౭౭ సంవత్సరమున ఆంగ్లేయుల కర్మాగారము కట్టబడినది, దేశమునందు ప్రతిసంవత్సరము రెండుసార్లు అనగా ఏప్రిల్ సెప్టెంబరుమాసములలో స[illegible]బడుచుండెను. నూరజహాన్ రాణి పరిశ్రామికుల ప్రోత్సహించుచుండెను. ఈమె ప్రోత్సాహముననే ఢక్కామస్లినులు తయారైనవి. ఆకాలమున నివి ధనవంతులచేతను రాజులచేతను ధరింపబడుచుండెను. వీనిని వనితాజన హాయి పంజరములనియు జనసామాన్యము హిమబిందువులు అనియు చెప్పెడివారు. ఇప్పుడైనను ఈమస్లినులు ప్రపంచములో ప్రసిద్ధిజెందియున్నవి. బారముడీయు పరిశ్రమ అన్ని తరగతులవారికి పని గల్పించుచుండెను. ౧౭౭౫ సంవత్సరమున ప్రథమ పర్యాయము బ్రిటిషు నూలు రాగ దేశీయ పరిశ్రమ సన్నగిల్ల ప్రారంభించెను. ఒక్క వంగరాష్ట్రమందేకాక భారతదేశమందలి ఇతర ప్రాంతములయందుకూడ నిదే విధముగ పరిశ్రమ అభివృద్ధిపొంది యుండెను.

కాని ౧౦౦ సంవత్సరములలో బ్రిటిషు నూలు దిగుమతి వలన సంవత్సరముల నుండియున్న పరిశ్రమ సన్నగిల్లెను.

నేను వంగరాష్ట్రముగూర్చి చెప్పిన సంగతియే చెన్నరాష్ట్రమునకు వర్తించును. మస్లిన్ అనుపదము మచిలీబందరు నుండియే పుట్టినది. ఇదే విధముగ చక్కెరగూర్చి చూడుడు. ౧౭౯౧ సంవత్సరమునకు పూర్వము వంగరాష్ట్రమునుండి లండను నగరమునకు చక్కెర ఎగుమతి చేయబడుచుండెను కాని నేడు భారతదేశమునకు ౧౫ కోట్ల విలువగల చక్కెర దిగుమతి చేయబడుచున్నది

## హేతువులు

బ్రిటిషువారిపరిపాలనమున మనము రెండుశతాబ్దములనుండి యను ఎన్నియో రాయలుకమిషనుల వ్యయము భరించుచున్నను ఆర్థిక రీత్యా భారతదేశము క్షీణించుచున్నది. రాయలు కమిషనుల తిలకించుడు. కొన్ని పెద్ద యుద్యోగములు కల్పించుట తప్ప దీనివలనకలుగు ఫలమేమియు లేదు

## విద్యార్థులకు హితవు

కాలేజి శిక్షణ బొందిన యువకులు గొప్ప మూలధనమును నగరమునందు అందమైనగదియు నెత్తిపైన విద్యుచ్ఛక్తి పంఖాయు వెలుపల నొక మోటారుబండియు నొసగిన వ్యాపార మారంభించగలడు అతడు ఐరోపియనువలె దుస్తులు వేసుకొనుట కిచ్చగించును ఇట్టిజనుడు యావజ్జీవమును ౫౦ వేతనముపై గుమస్తాగా నుండుటలో ఆశ్చర్యమేమి? మొదట తంతివార్తలు గొంపోవువానిగా నున్నట్టియు తరువాత కోటీశ్వరుడును దానకర్ణుడునైనట్టియు అండ్రూకార్నేజి వర్తక ప్రపంచము అను గ్రంథమున నిట్లు వ్రాసియున్నాడు:—

“యువజనులు మొదట అల్పమగు పనులు చేయుటను మొదలిడవలెను. ఆఫీసు గదిశుభ్రపరచువారుగ నుండవలయును నేనిట్లనే చేసితిని”

ఇదేవిధముగ హెన్రీఫోర్డు, విలియంహాస్కెత్ లీవరు మున్నగువా రున్నతవిద్య నేర్చియుండలేదు. కాలేజీవిద్య వలన పరిశ్రమకు కొంటెక్కు కలుగునని వారి అభిప్రాయముగా నుండును. ప్రపంచములో గొప్ప సబ్బులకార్ఖానా గూర్చి యాలోచింపుడు. అతడు ౧౫ సంవత్సరముల క్రితము ఒకచిన్న వర్తకునివద్ద కొట్టుగానందు పనిచేసెను. అతడే నేడు విస్కౌంటు లీవర్ హ్యూం (Viscount L ver hulme) అగునని ఎవరును తలంచలేదు. బ్రిటిషు సామ్రాజ్యమునందతడు వణిజ చక్రవర్తిగనున్నాడు. కే. కే. జె. ఎన్. టాటాగారు ఎల్ఫిన్‌స్టన్ కాలేజిలో ప్రవేశించినను అచట విద్యుచ్ఛక్తి గూర్చియు, లోహశోధనము గూర్చియు, నేర్చియుండలేదు. ఇప్పుడాయనచే స్థాపింపబడిన రెండు గొప్పకర్మాగారములు గలవు. సర్ హుకుంచందుగారికి కూడ విద్యుచ్ఛక్తి గూర్చియు నేమియు తెలియదు కాని కలకత్తా సమీపమున నొక పెద్ద కర్మాగారము వారిది కలదు. శిబ్‌పూర్ ఇంజనీరింగ్ కాలేజినుండి సర్ రాజేంద్రనాథ్ ముకర్జీగారు కృతార్థులైంది వెడలిన అదివసము వంగదేశమునకు అశుభముగా నేనుండియుండెడిదనియు, నేను పలుమారు నవ్వుకొని వ్యాఖ్యానించెదను. వారికి చిత్రమైన బి. ఇ. అను అక్షరములు తగిలించి యుండిన రు ౫౦౦ వేతనము గల జిల్లా ఇంజనీరుగ నగుచుండెడివాడు అతడు నిశ్చయముగ వంగదేశ పరిశ్రమ ప్రథమోద్ధారకుడుగా నుండియుండెడివాడు.


ఇచటనే నా స్వవిషయము చెప్పవలసి వచ్చినందులకు క్షమించెదరుగాక. నలుబది సంవత్సరములకు పూర్వము బెంగాల్ కెమికల్ కంపెని నాస్వంతధనము రు ౭౦౦ తో స్థాపించినపుడు ఈ విశ్వవిద్యాలయములయందు సృష్టింపబడెడు వారికి యుద్యోగము లభించునని తలంచియుంటిని. మన కాలేజి విద్యార్థులు ఏ రు ౫౦—౬౦ ల వేతనమునకై పరుగిడుటకన్న తోలుపరిశ్రమ నెలకొల్పుట ఉత్తమము. కలకత్తా సమీపమునగల టాంగ్రా బెలిఘాటాయందు ౫౦౦ చిన్నతోళ్ల పరిశ్రమాలయములు జటీ మహమ్మదీయులచేతను చీనావారిచేతను నడుపబడుచున్నవి కలకత్తా విశ్వవిద్యాలయమునుండి ప్రతిసంవత్సరము వందలకొలది బి ఎస్ సీలును, ఎం ఎస్ సీలును కొందరు డి ఎస్ సీలును బయలుదేరుచున్నారు వారు ప్రతీక శిశువులకన్న అన్యాయమైన స్థితిలో యున్నారు

[మాహసవేజ మాసము]

Brake Pills Chicacole city

# బ్రేక్ పిల్సు

## ముసలివాండ్రను యౌవన వంతులుగా జేయును



[illegible]

౨౦ మాత్రలు గల సీసా రూపాయలు ౧-౦-౦ ౩౦ మాత్రలు ౫-౦-౦

## వశీకర లేహ్యము

[illegible]

ఆన్ధ్రవైద్య ఆశ్రమము. [illegible] జిల్లా.

## సులుకరవంతి మజిలీలు

[illegible]

# జిందా తిలస్మాత్

[illegible]

కార్ఖానా జిందా తిలస్మాత్.

Zinda Tilasmath [illegible], హైద్రాబాదు (దక్కన్)

## ఒక్క మాసమువరకు ఉపకెము

| | |
|---|---|
| ౧ శివాజీ చరిత్రము | ౧-౧-౬ |
| ౨ [illegible] | ౦-౫-౧ |
| ౩ [illegible] విజయము | ౦-౯-౦ |
| ౪ [illegible] | ౧-౧-౦ |
| ౫ [illegible] | ౦-౬-౬ |
| | ౧-౦-౦ |

[illegible]

| | |
|---|---|
| ౧ [illegible] | ౦-౪-౦ |
| ౨ [illegible] | ౦-౧౨-౦ |
| ౩ పంచముల చరిత్ర శ్రీ శ్రీ శ్రీ [illegible] సరస్వతీ స్వాములవారు | ౦-౪-౦ |
| ౪ [illegible] | ౦-౪-౦ |
| | ౨-౪-౦ |

ముత్తము ౯ గ్రంథములు ౨-౪-౦ కు మాత్రమే యియ్యబడును.

ఇట్లు

మేనేజరు

గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపు బజారు హైద్రాబాదు (దక్కన్)

## [illegible]

[illegible]

BHAGWAN & Co

Perfumers Guljar House

Hyderabad Dn.

పెద్ద హ్యాండు ప్రెస్

చాల సులభమగు ధర

[illegible]

ఇట్లు

మేనేజరు

గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపుబజారు హైద్రాబాదు [దక్కన్]

(మైసూరు లేఖ తర్వాయి)

## తోళ్ల పరిశ్రమ

మీరాష్ట్రము ఎల్లప్పుడు తోళ్ళపరిశ్రమయందు ప్రఖ్యాతి గాంచినదైయున్నది. ఇవరంతోలు యూరోప్ ఖండమునకు ఎగుమతి చేయబడుచున్నది. ఇంతియకాక క్రోముపేటవంటి క్రోముతోలు రాజ్యము పెద్ద కర్మాగారము కలదు. బెంగుళూరు తిరువళాపల్లి మద్రాసువంటివి కలవు. ఈరాష్ట్రము తోళ్ళపరిశ్రమయందు ప్రపంచములో ప్రసిద్ధిజెందినది. విద్యశాలి వమారులు (కొండ్లి లేక సంగటి) తోళ్లను సగము బాగుపర చిన పైన్న (గాడ్మి) దొబ్బు ఈ పరిశ్రమకు చేయుచున్నవి. ఈదేశమునుండి తోళ్లను పూర్తిగ బాగుచేసి పంపి తోళ్లతోని ధనము సంపాదించవచ్చును.

భారతదేశమునుండి ౨౫ కోట్లన్నర నూరుగింజలు ఎగుమతి చేయబడును. అందు ౧౨ కోట్లు మీరాష్ట్రమునుండియే ఎగుమతి చేయబడునని తెలిసికొని నేను ఆశ్చర్యపొందితిని. ప్రతిసంవత్సరము మొత్తము ౧౨ లక్షల టన్నుల నూనెగింజలు ఎగుమతి చేయబడును. ఇందు రెండవ పాళ్లు పశువుల ఆహారమునకుపట్టియు, నేలకెరువగు నట్టియు పిండియుండును. దీని వలన దేశమునకు కెంతనష్టము కలుగుచున్నదో తెల్పింప జాలము. ఇంతియకాక దానినుండి తీసిన నూనె నెయ్యిగా వుపయోగ పడును. మేమ్మువెల సంగతి కొనుచున్నాము. ఆహా! మనబొట్టు నిరాధారులుగ నున్నాము.

### చదువుకొన్నవారిలో నిరుద్యోగులు

ఇంతవరకు పురపాలకులకును, విద్యాకోవిదులకును, తగిన యుపాయము విశ్వవిద్యాలయముల సంఖ్య హెచ్చింపుటయే. విశ్వవిద్యాలయములను స్థాపించి ప్రాంతీయ స్పష్టి చేసిరి. నిరుద్యోగము తొలగిపోవును. మీ రాష్ట్రమున ఈ కొంది సంవత్సరములలోనె చాలా విద్యాలయములు స్థాపింపబడినవి. సంయుక్త రాష్ట్రములయందుకూడ పెక్కు విశ్వవిద్యాలయములు గలవు. ఈ విషయమున మీ రాష్ట్రము యొక్క తోక స్థితి యందు బాగుగ విమర్శింప బడినది.

అమెరికాను కూలికపని వారంటేంచి సర్వదా కూలివాని గనే యుండును. కాని చీనావారు కూలిగ మొదలుపెట్టి అభివృద్ధికి వచ్చును. ఇకోపియములకన్న చీనావారే ఎక్కువగ వ్యాపారము బాగా నడుపుచున్నారు. దీనివలన తేలినదేమన ఉన్నతవిద్యవలన వృత్తిప్రయోజనము కలుగుచున్నదనియే.

### రాట్నము

నేను వంగరాష్ట్రము నందలి ఆయా వారపత్రికా పంపుములతో సంబంధము కలిగియుంచుకొని యున్నాను. నే నెల్లప్పుడు రాట్నము ప్రచారము చేయుచుండును. పరిశ్రమ అభివృద్ధి జెందియున్న దేశములలోనగు ప్రజలు నిరుద్యోగము బాగుపడుటకై యుపాయము వెతుకుచున్నారు. నిరుద్యోగుల సంఖ్య ఇంగ్లండునందు ౧౯ లక్షలును, జర్మనిలో ౩ మిలియనులును, అమెరికాయందు ఇటలీ యందును, అమెరికాలో నూ ఆరు మిలియనులును గలరు. సుమారు రెండు మిలియనుల కోట్లకులు మిల్లులయందును. ఇతర కర్మాగారము లయందు పని కోరుదురు. బొంబాయి కలకత్తాల వారుదురు. కొందరు ధనవంతులు వృద్ధి జెందుచున్నారు. బీదలు హెచ్చుగా పేదలుగ గడుపుచున్నారు. వీరిలో ప్రతిరోజుకొక్కరికి ౪౦౦ లేక ౫౦౦ శిక్షలు. మర ణించుచున్నారు. వంగదేశమున ఎన్నియో విద్యాపురములు నెలకొల్ప బడుచున్నవి. వీనివలన స్థాపకులు బాగుగ ధనమార్జించుచున్నారు. కాని వక మిల్లులవలనే ఎందరో బీదలకును వితంతువులకును పొట్టపూటికి కరవు అగుచున్నది.

### మద్యపానము

సికలెట్ల కూటారుబండ్లు మొదలు సూదులు గ్రాంపోనులు విద్యుద్దీపములు మున్నగు వస్తువులు మనదేశములోనే తాకరించును. కాని ఇవిదేశమునకు ఎంత హానికరమో ఆలోచించవలెను. ఆర్థికశాస్త్రవిద్యార్థికి మద్రాసు బీదదేశమని తోచు మకొని మానగరము దర్శించు విదేశీయునికి మోటారు ప్రదర్శనశాలలందలిచిన ఈరాష్ట్రమునందు స్వర్గప్రవాహము కలదని తోచును. క్రొ ఊ వ్యాఖ్యాయుర్తి మద్యపానముగూర్చి బాగుగ వ్రాసియున్నారు. సంవత్సరమునకు ౧౫౦౦ పౌనుల ఆదాయముగల చిన్నకొట్టు వ్యాపారస్థునికి మోటారునందు ఆసక్తిలేదనియు ఒకసారికి సీసాయిట్లు ఒకపాను పోటు ౧౩ షిల్లింగులు ౧౧ పెన్సులోటు ౫౫ షిల్లింగులు నుచేసికొనుటమూలి ఆశ్చర్యకారమైనదియు తెలిపియున్నారు. ధనమునిరముగల ఇంగ్లండు వంటిదే ఇట్టి దుర్వ్యయమున వసరము చెప్పముద్దు దినములు సగటున రెండు మూడు అణాల ఆదాయముగల భారతీయులు శ్రద్ధవహించవలసినగా ర! ఈపానకమునుదరి దేశముకు హానికరమైనదని ప్రభుత్వమువారే చెప్పుచున్నది.

నేను హైదరాబాదు దేశమునందు ఉత్పత్తియగు ఇమారతిపత్రముల గూర్చి శోధించుచున్నాను. సారమంటియగు వంగదేశమున ఇప్పుడు అవసరమైనన్ని హెచ్చుగగలవు. కాని ప్రతివ్యక్తికి ఒక గూరుసు ధాన్యములతోటు ప్రతిసంవత్సరము కలదు. భారతదేశమునకు ౩౩ కోట్ల మిలియనుమన్నుల బియ్యము కావలయుననియు కాని ౩౦ మిలియనులు మన్ను లే ఉత్పత్తియగుచున్నవనియు బర్మాబియ్యము తెప్పించిన మాదునకు యుండకపోవుననియు లక్ష్మీనారాయణ వ్రాసియున్నారు.

### గ్రామములకు రాట్నము సేగియున్నది

గ్రామములకు రాట్నము యొక్క జీవితమనని ఋషులు చెప్పుచున్నారు. ఋగ్వేదకాలమున బెంగాలులో వారకేవల్య గాంధిజీ మూడునెలలు మాత్రమేపని లభించును. నేనుండు జిల్లారైతులు సంవత్సరములో సగము పనిచేసెదరు. అవశిష్టమగు తొమ్మిదినెలలు సోమరులగనుండుటకు ఇట్టివారికి వేరొకపని ప్రసాదించ నవసరమైయున్నదను.

నేను పుట్టుకతో స్వదేశీయుడను. మార్వాడీ దర్శనమునకు స్వదేశీయుని నామములేదనుదును. నేను సంతోషించు చున్నాను. బహిష్కారముతో ఆను సదము నాకు అయిష్టము. కనుక నేను బాహ్యాపరములందు నా: పదమును యుపయోగించుదను. బహిష్కార మునకు విదేశీయులచే చేయబడిన వస్తువుల యుపయోగించ చేయుదురు. దృఢభావము ఇది దూలపలన అతనికి నష్టముకలిగించుటకే, బహిష్కారముఒక అవసరముకొరకే అది లభించిన పెంపునే తొలగిపోవును. కాని స్వదేశీత్వము దేశమునందు తయారుచేయబడు వస్తువులపై గల ప్రేమ నేను స్వదేశీని; నామతము స్వదేశీత్వము. విదేశముల నుండి ఎప్పు వస్తువుల తయారుచేయుటయే నాజీవితాశయము.

### ముగింపు

స్వదేశీవిద్య నేను సాధించదున్నానో కొన్ని పదముల లోనే చెప్పవచ్చును. ఈ యుద్ధమును ప్రారంభింపబడిన పిమ్మట శ్రీప్రజలందరును నిరర్థకముగ విదేశి బీదలను చేసితిరి. ఇంతవరకు నిరుద్యోగులుగ నుండినట్టివారు బీదలు చేయు మొదలిడిరి. ప్రతిచోటను మార్కెట్టును మూసగలదు. ఇందువలన ఒకరూపాయికంటెకన్న హెచ్చు సంపాదించుచున్నారు. మీరాష్ట్రమున యూరోపునుండి ఎంతవరకు వ్యాపించెదనో నాకు తెలియదు. దేశములు దీనిచేపట్టిన మూడునాలుగుకోట్ల రూపాయిలు దేశప్రజలలో పంచిపెట్టవచ్చును.

"Witte" kerosene engine and pumping sets.

"విట్టి,, కెరోసీను ఇంజన్ అండ్ పంపింగు సెట్లు

"Witte" Engines are stronger, & durable than other Similar Engines.
Start immediately on petrol couple of minutes.
Specially manufactured for water pumping sets.
Practical training in Oil Engines is given free for prospective purchasers.

All Machinery sold on Instalments

అన్ని యంత్రములకు వాయిదాల మీద పైకము నివ్వ వచ్చును.

ఇట్టికే యితర ఇంజనుల కన్న "విట్టి" ఇంజనులు ఎక్కువ బలమైనవియు, బహుకాలము వరకు పనిచేయు గలవు.

రెండు నిమిషములలో పెట్రోలుతో స్టార్టు చేయవలయును. ముఖ్యముగా నీరు తోడుటకై సిద్ధము చేయబడినది.

ఆయిల్ యింజన్లు నడుపు పద్ధతి ఉచితముగా నుండుకొనువారికి గరపబడును.

Easiest to start
స్టార్టుచేయు టతిసులభము

Moderate in Prices
సరసమైన ధరలు

Simplest to work
పనియందు సులభము

Sole Agents for India
Batli Bai & Co.,
Fort Bombay.

వివరములకై విచారించుడు:—ఇండియాకు సోలు యేజంట్లు:—
మెసర్సు బాట్లిబాయి అండు కో,
ఫోర్టు బొంబాయి

PATNY & Co., JAMES STREET SECUNDERABAD

పాట్నీ అండుకో,,
జేమ్సు స్ట్రీటు సికిందరాబాదు

# గ్రామ సమాచారములు

## బాల్కొండ

(స్వకీయ విలేఖరి)

### బ్రాహ్మణ వితంతువు కష్టములో. చెక్కట

నిర్మల తాలూకాలోచేరిన సాన్నయను గ్రామమునకు మా యూరికి పదిమైళ్ళదూరము సుమారు ఇరువై సంవత్సరములు గల లక్ష్మీబాయమ్మ యను బ్రాహ్మణ వితంతువునకు మహమ్మదీయునికి చాల దినములనుండి రహస్యముగ సమ్బంధ ముండెనని కింవదంతి యుండెను. ఇట్టిస్థితిలో ఆవితంతువు సుమారు పదిరోజులక్రిందట మహమ్మదీయుని ఇంటికేగి రెండుదినములవరకు కనుబడక, మన ఇంటివారును కులస్థులు వెదకగా ఆ మహమ్మదీయుడు నా గృహములో నున్నది. మీరు విచారించి పిలుచుకొనిపొండని చెప్పగ కొందరు మహమ్మదీయుని ఇంటికి వెళ్లి నీవు బ్రాహ్మణ వితంతువయ్యి ఇక్కడికెందుకు వచ్చినావు నీయాచారము నీజాతి యెంత పవిత్రమయినది నీవు మొన్నటినుండి విష్ణుపంచకోలు కూడ పట్టితివి యిపుడు నీకేమి బుద్ధిపుట్టెనని చెప్పగ ఆవితంతువు నేను విష్ణుపంచకోలు పట్టినమాట నిజమే కాని ఆవిష్ణువు నాకు మహమ్మదీయమత స్వీకారము జేయుమని ఆనతిచ్చినందుకు నేనుమత మవలంబించితిని మీరందరు సంతోషముగ తిరిగి పొండని చెప్పగ విముఖులై వెళ్ళవచ్చినారట అహా! చూచితిరా! మన హిందూధర్మ మెంత హీనాస్థితికి వచ్చెను.

## పెద్దగుండవెల్లి

[ఒక విలేఖరి]

### కాలస్థితి

పునర్వసుకార్తె ప్రవేశించిననాటినుండి యెండలతీవ్రముగ గురియుచున్నవి వర్షములపలేదు మృగశిరకార్తె వర్షములవలన చెరువులకు వచ్చినీరు వరిపొలములను మక్కలు చేసి విత్తులు చల్లినారు ఇంతటితో కాలము పోయినదని ప్రజలు వాపోవుచున్నారు.

### పశువ్యాధి

సుమారు రెండునెలలనుండి పశువ్యాధివలన 300 లకు పైగా చనిపోయినవి రైతులకు చాలా నష్ట కలిగినది

### గ్రామజాతర

[illegible] దినములనుండి వాంతిభేద విలన సుమారు ౧౦౦మంది మృతినొందిరి కొందరు పీతానిమిత్తమై ఇతరి గ్రామములకు వెళ్లిరి తక్కినవారు భయముతో నున్నారు గ్రామాధికారులు [illegible] ముఖ్యులగు [illegible] గ్రామజాతర [illegible] వసూలు చేసిరి [illegible] బోనములు మేకలు [illegible] జనుల [illegible] ప్రచారము [illegible] దేవి [illegible] పాషాణహృదయులైన పెద్దలకు [illegible] ప్రచారమునకు [illegible] ప్రాంతము [illegible]

## పాల్వంచ సమస్థానము

### గోదావరీ ప్రవాహము

(స్వకీయ విలేఖరి)

### కాలస్థితి

వారం రోజులనుండి కొద్ది కొద్దిగా వర్షములు కురియుచున్నవి. భూమి చల్లబడ్డది. కిన్నరసాని తీవ్రముగ ప్రవహించుచున్నది పునాస వేయుచున్నారు.

### తహస్సీలుదారుగారు

బూర్గంపాడునందు ఖాల్సా తహస్సీలుదారుగా పని చేయుచున్న శ్రీ నరహరిరావుగారు జ్వరబాధచే భద్రాచల ఆసుపత్రియందు మరణించిరని తెలుపుట కెంతయు విచారకరము. వీరు స్మార్తబ్రాహ్మణులు నిరాడంబరులు. వీరిస్థానమున మరియొక తహస్సీలుదారుగారు ప్రవేశించిరి. ఖాల్సా తహస్సీలు బిల్డింగు తయారైనది.

### కరోడ్గిరీ మొహతెమీంగారు

వీరు బూర్గంపాడుపేరా తనిఖీ నిమిత్తము దౌరాకు విచ్చేసిరి.

### బూర్గంపాడు సర్కారీ పాఠశాల

సెలవులనంతరము పాఠశాల తెరువబడినది, ఇందు బాలురకు వ్యవసాయ పారిశ్రామిక విద్యలుకూడ నేర్పుచుండుటెంతయు శుభసూచకము కొంతకాల మిచ్చట ఉపాధ్యాయులుగా పనిచేసి గ్రంథాలయమును నెలకొల్పి ఆంధ్రభాషాభిమానమును పెదజల్లి, చాలకాలము సుల్తానాబాదు పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగ నున్న శ్రీయుత కొడిమెల రామకృష్ణ రావుగారు తిరిగి మాన్యులకు సహోపాధ్యాయులుగా విచ్చేసిరి. వీరి రాక ఇచ్చటి యాంధ్రులకత్యానందదాయకము. తిరిగి వీరిట గ్రంథాలయమును ఆసక్తితో పునరుద్ధరించి, భాషాసేవకు గడంగి తాలూకా ముఖ్యపట్టణమున గ్రంథాలయము లేని కొరంత దీర్చుదురు గాక! వీరియమూల్యసేవను బూర్గంపాడు వారలు వినియోగించుకొని భాషాసేవకులై కీర్తి గాంచెదరుగాక.

## గోదావరీ మహోపద్రవము

ఈ ఆషాఢ శు॥ ౯ రోజున గోదావరి మహాప్రళయాంతకముగ ప్రవహింపజొచ్చెను. అంతటి వరద నీ మధ్య ౧౦౦ సంవత్సరములనుండెప్పుడును రాలేదు. గోదావరీతీరమువగల ప్రతిగ్రామముచుట్టును నున్న [illegible] ప్రవాహవేగప్రభావము, వలయాకారముగ గ్రామములను చుట్టడించి ప్రజలను భీతావహుల గావించెను. నిజముగా ఆనాడు ప్రతిగ్రామము వారును, మహాసముద్ర తరంగములమధ్య తెప్పపై తేలియున్న చందము నుండిరనుట యాశ్చర్యము గాదు కొన్ని గ్రామములవారు మూటముల్లెలు సర్దుకొని కొండలపై దాగిరి, పశువులను ధాన్యమును భద్రపరిచిరి. ఈ ప్రవాహవేగమున ఎన్ని గ్రామములు కొట్టుకొనిపోయెనో ఎంతమంది నష్టమయ్యెనో ఎన్ని పశువులు కొట్టుకొనబడెనో, ఎవరికెరుక! ఈ సంక్షోభము [illegible] అటుల యీ ప్రవాహము గ్రామములచెంత రెండురోజులకు నిలబడియుండెను. ఇంక నొకరోజు ఆప్రవాహము తీవ్రరూపమును దాల్చినచో గ్రామములన్నియు నామరూపము లేకుండ పోయెడివే దైవకృపవలన మరుసటి దినమునుండి గోదావరితీరముపట్టినది ఊరిబైట వెచ్చటచూచినను, గోదావరిలలోతిప్ప నీటిచుట్టొకటి కానరాలేదు. ఇక యీ బురద వలన పాములచేత తేళ్లచేత బాధింపబడి రోదన మొనరించువారు ఎచ్చటజూచినను ఈ గోదావరీ యుపద్రవముచె జనులకు పెద్దనష్టములు వాటిల్లియుండుననుట నిస్సందేహము.

## పాతిక రూపాయిలు యినాము

రా॥ స్వ॥శ్రీ॥ రామచంద్రరావు స్టానెటరీయిన్సెపెక్టరు [గుల్బర్గా] సురపురం దౌరాలో పోయినప్పుడు ఒక బంగారు గడియారము, యెవరో అపహరించిరి, ఆగడియారము పై వారివేరు చెక్కియున్నారు, అట్టిగడియారము జాడతీసినవారికి యిరువై అయిదు రూపాయిలు యినాము ఇచ్చెదము

ఇట్లు

డాక్టరు దామోదరం నాయుడు

[షోలాపూరు] [గుల్బర్గాజిల్లా]


## భారతీయులకు ఆయుర్వేద ఔషధములే ప్రశస్తములు!

ఖద్దరు వస్త్ర ధారణమే దేశ దారిద్ర్యమును బాపుటకు ముఖ్య సాధనము!!

# బి. ఎస్. శెట్టి అండు కో;

ఆయుర్వేద ఔషధములు, ఖద్దరు మరియు జనరల్ మర్చెంట్లు,

[illegible] రెసిడెన్సి మార్కెట్ రోడ్, హైద్రాబాదు (దక్కన్)

మావద్ద హిందూ దేశమునందును, విదేశముల యందును ప్రసిద్ధిగాంచిన అనేక ఆయుర్వేద ఫార్మసీలవారి నమ్మకమైన శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరు వస్త్రములు మొదలగునవి సరసమైన ధరలకు విక్రయింప బడును నమ్మకము! ఏ విషయమునందును మోసములేదు!! కాబట్టి మీకేఔషధము కావలసినను మాకే వ్రాయుడు!!

## మీ గ్రామమున తగిన వైద్యుడు లేడను విచారము వలదు!

మీరెచ్చటనున్నను సరే, రోగ వివరములు వ్రాసినచో మా కంపెని కన్సల్టింగ్ ఫిజిషియనులును, వైద్య వృత్తియందుమంచియనుభవము గలవారునునగు ఆయుర్వేద రత్న డాక్టరు అర్జును ఎం. డి. ఏ. గారి సలహా ప్రకారము ఔషధములను పంపుదుము.

సూచన: వివరములు కోరువారు జవాబీ కార్డునుగాని, అర్ధణా టపాబిళ్లనుగాని పంపవలెను. ఔషధములకు ఆర్డరిచ్చువారు పోస్టు ఖర్చులకై కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలెను.

## ఆరోహణ వటికా మరియు అంకన్

అన్నివిధములయిన మూలవ్యాధుల (అర్శమొలలు)ను కుదర్చి అనేకుల మెప్పునొందినది. 24 మాత్రలవెల రు 1.

ఆరోహణ అంకన్:— పైన పూయుటవలన ఆపరేషను మొదలగునవి యవసరములేకనే అర్శమొల్లలు మాయమగును. మంట చల్లారును. ఒకసీసా. 1కి రూ 1. కేసరీ, లోధ్ర అర్క, అమృత, జెనిద్, బాంబు, అలెంబిక్ దాక్షాసవము లు. నోరిరామశాస్త్రిగారి క్షీరవర్ధనీ మొదలగు పేటెంటు మందులు, మా వద్ద దొరకును.

# ఆరోగ్యము వైద్యము.

## దంత ధావనము.

దంతధావనమును శౌచకృత్యములని మనుజులుండుట పూర్వమునుగాని, కొందరు మాత్రము దాని యందంత శ్రద్ధ చేయవా రలు గూడ గలరని చెప్పవచ్చును. దంతములను గట్టిగా త్రోమినచో వాని దార్ఢ్యమునకు భంగమువాటిల్లునని, భయపడు స్వభావము గలవారు కలరు. దంతకాష్ఠముల చేయనోడినచో తమ నాగరకత కేమి లోపము వాటునోయని కొందఱు చిత్రవర్ణాలంకృతము లైన పలుతెరంగుల మార్గముల నుపయోగించు చున్నారు. సామాన్యముగా నీ దేశములోనున్న వారల దంతములన్నియు ను ప్రాచిపట్టి దుర్గంధముగలవై నాటకము సహహ్యకరముగ నుండును. సకల రోగములకును దంతముల యపవిత్రతయు కారణమని వైద్యులందరంగీకరించిన విషయమే దంతములయందు మలసంచయము నివసించి యందుండు విషద్రవము లోపలికిపోయి అమాశయపక్వాశయముల జెఱచి అజీర్ణ ప్రవాహాతిసారాది రోగముల బుట్టించును దంత మలమునందు నానావిధ క్రిమిజాతులవతరించి వానివాని కను రూపములగు మహావ్యాధులను మయితము గలిగించును. చిగుళ్ళవాచును. దంతవిద్రధు లేర్పన్నములగును. క్రిమిదంతముల చే బాధపడువారును, భోజనాపేక్ష గలిగియు దంతపటుత్వ సౌకర్యమును గోలుపోయి కృత్రిమ దంతముల ధరించి నిజ సౌఖ్యమునకు దూరులగువారును ఆకాల దంతపతనముచే స్పష్టవాక్కులు లేక బోసి నోటితో అందము చెడినవారును నేనకులు మనకగపడుచున్నారు ఇట్టి యిక్కట్టులకు లోనుగాకుండ నియమిత కాలమునందే దంతధావన మొనర్చుచుంటిమా, పైకనిన దంతోపద్రవములకు గురిగాక అనేకాహారముల చక్కగా నమలునట్టి శక్తియు దానిచే నాయాహారములు ద్రవీభూతములై జీర్ణపాదకావయవములకు నుచితరీతి బోష్పడి పుష్టినిచ్చు శక్తియు నలవడగలదు. దంతధావనము ను గావింపకయుండి పదార్థములను అంతరికోపయోగముగ స్వీకరింప యోగ్యము గాదు, కనుకనే శౌచవిధి యనంతరము దంతధావనము విధింప బడినది. దంతధావనము చేయుటకు [illegible]రు, కారము, వేపుగల మఱ్ఱి, చండ్ర, కానుగ, మద్ది, జా[illegible], వావగన్నేరు, మొదలగు దంతకాష్ఠములు శ్రేష్ఠము, ఈ [illegible]సములు దంతములను సంరక్షించుటయే గాక, దంతనాశక క్రిములను గూడ జనింపజేయుచుండును, దంతకాష్ఠములు, ద్వాదశాంగుళ పరిమితిగలవై సువృత్తములై శ్రేష్ఠ [illegible] సమానాగ్రములై యుపయుక్తమగు గుణములచే నొప్పారుచు, ప్రశస్తభూజాతములై, గ్రంథిరహితములై మండవలయును, వానికొనలు కఠినములుగానుండక మృదుత్వము గలవిగ నుండవలయును. వానిని చక్కగా నమలి కుంచెవలె జేసికొని దంతమాంసముల కేమాత్రము బాధ తగులనియ్యక పండ్లు తోమ కొనవలయును. ఇత్తఱి ముఖ్యముగా గమనింపదగిన యంశమొకటి గలదు. పండ్లను మాత్రము శుభ్రపఱచి నాలుకను గీచుకొనకున్నను నాలుకను గీచుకొని పండ్లను తోమకున్నను చేయదలచినది నిష్ప్రయోజనములు, నాలుకను నిర్మలముగా నుంచుటచే రుచిగల్గ మరుగఁటయును. నాలుక, ముఖము, దంతములు నీటిచే నుండు మరద గలుగకుండును. మఱియు రుచియు, లఘుత్వమును గలుగును క్రిమిహరమైన మార్గములను పండ్లు తోముటకు వినియోగింపవలసి యున్నప్పుడు అమార్గము దంత సంపులయందున్ను, చిగుళ్ళ సందులయందును జేరి దట్టముగా పేరుకొనకుండ దంతములను చక్కగ శుభ్రపఱుపవలెను. [illegible] పదార్థములను భుజించిన పిమ్మట ను దంతధావన మొనర్చ నుపదేశించిన యార్యుల పరిశోధనా [illegible].

## ఉల్లిపాయలు

[డా॥ అర్ధరుగారు]

మనము అనుదినమువాడు ఉల్లిపాయ ప్రశస్తత నెరింప తరముగాదు. అన్నగారి వైద్యము ఉప్పు ఉల్లిపాయతో మహాత్కార్యము చేయునదైయున్నది ఉల్లిమూడు విధములు గలది నీరుల్లి, వెల్లుల్లి, అడవిఉల్లి, నీరుల్లి, వెల్లుల్లి, గృహ రత్నములు అడవిఉల్లి (Indian Squill) వైద్య రత్నమై వెలయుచున్నది తేలుపట్టినచోట ఉప్పు ఉల్లిపాయ నుంచి కట్టిన పసిపిల్లలకు మొదలుకొని పెద్దవారి పర్యంతము అతిసూక్ష్మముగా తేలువిషమువిరుగును పసిపిల్లలు కంటుకూతల కు ఉల్లి రసమును పోతురు దీనిని చక్రములంగకోసి కలకండ పొడిని చల్లి రాత్రియంతయు మంచులోనుంచి ఉదయమున మూడి వచ్చునటిని సీసాలోవేసి ఒక్కొక్కటే గరిటెడు చొప్పున పుచ్చుకొనిన ఉష్ణసవర్గులు రక్తమనమను మూత్రమును నుండి సుద్ద పడుట మూత్రములోని మంటపోయి అరోగ్యమునిచ్చును నిమ్మరసము మోలుకలిపి త్రాగుటకన్నను నీరుల్లిరసము చక్కెరకల్పి పుచ్చుకొనిన రక్త అతిసారులు త్వరగా కట్టపడును రక్త మూత్రము మధు మూత్రము రక్తాతిసారము శీఘ్రముగా పడెను మూత్రాశ్మరీ మూత్రఘాతము బోగొట్టును. నీరుల్లి గృహ వైద్యమునందు తిక్తాఘనియమైనది గ్రంథివాప (Buboes) ఉడికించిన ఉల్లిగడ్డను మార్చి మార్చి కట్టుచుండిన ప్లేగుగడ్డలు చంకగడ్డలు రక్తగడ్డలు మొదలు మున్నగునవి మాయమగును నూనెలో ఉల్లిగడ్డను ఉడికించి చెవిపోటుకు మేహ వాతములకు పిల్లల గజ్జలకు వాడుదురు చిరకాటిలో నాన బెట్టిన ఉల్లిపాయలు గుండెకు బలమిచ్చును అరుచిని బోగొట్టును నేత్రములకు హితకారి మూత్రములో పుట్టబోయెడు రాళ్లనుకరిగించును ఏయౌషధముతోను గుణమివ్వనిదంత రోగములు(చీమురక్తము)ఉల్లిగడ్డమునుంచి ఉప్పుకలిపి అనునిత్యముతోము తూరాగా ఆశ్చర్యము గాకుమునుపు ఉల్లికాడల ను కూరకు వాడుదురు వెల్లి వి త్తనములను పెరుగుతో బలమిచ్చునట్లు ఔషధములలో వాడుదురు వెల్లుల్లి ముఖ్యముగా వంకరోగముల మీదను తెలుసుకొని తీసి పత్యవాదయుల నరముల నొప్పు లకై పూయుచున్నారు. గళవాతకి వెల్లుల్లి నల్లనీకకాలు కంఠమపుత్తు మిరియాల్లు కషాయపాకము చేసి కొద్దిగా తినిపించుట హిస్టీరియాకును బాలింతలకు పచ్చు ఉగ్రతలకు వెల్లుల్లిపాయ మహరిమితమని తెలియాదుదురు తెల్లపుల్లిగడ్డలు పెద్దనాటుగా నాకకము పెట్టియు వెల్లులిముద్దగా వలాందా ఇంగలీకము పెట్టి వంటచేసి ఆయాసమునకు వైద్యగణము సంజీవినిగా భావింతురు. అట్టిదైన అడవిఉల్లి Indian Squill)కో త్రావకము రయాయినచేసి కఫ్రప కోపములతోచేరి దగ్గుతో మన న్యుకొనుఖాసముకారికి ఉపయోగిస్తారు వైద్యశాలవారు వాడుదురు మరియు దప్పిఉల్లి [illegible] కూడను వాడు వారలు చిరకా (Vinegar) మొదలైన వాటిని విను గుణ్ణంగా నెంచవలయును.

## నోటీసు

మింజానిబు పాములపర్తి రామకిషను రావు వల్లు హనుమంతరావు సాకిన వెలకత్తు ర్తి తా॥ హుజూరాబాదు జిల్లా కరీంనగరు.

బల్లార్షా లైన్ వుప్పల్ స్టేషను సమీపమున మాకున్న వేనిశెట్టి వీరముల్లుసాహు॥ సాకిన కమలాపురం తా॥ హుజూరాబాదుగారికిన్ని జాయింటులో పత్తివడ్లగిర్ని వున్నది. ఈగిర్ని మా వుభయులు చేసికొన్న ఏర్పాటులప్రకారము పని జర్పించుటకు అవుతువుండెను. కొంతకాలము నుండి అతను నాకు గిర్నిలలెక్కలు వగైరా చూపించనందువలన మేమువ్రాసుకొన్న కరారు నాగికములకు వ్యతిరిక్తమునడిచి నష్టముతోచుచున్నది కాబట్టి పై గిర్నికి అతను బాధ్యుడు గాడు ఎవరైనను ఆ గిర్ని కుదువబెట్టుకొనుటగాని క్రయమునకు తీసుకొనుటగాని అతనితో వ్యవహారము జరిపిన ఎడల కరారు ప్రకారం రద్దు వుండగలదు.

## ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హెడ్ ఆఫీసు　　మచిలీపట్టణము

బ్రాంచి　　కాకినాడ

కొంతకు హైద్రాబాదుపుర పౌరుల ప్రోత్సాహముమీద ఆపట్టణమందు యీబ్యాంకు ని యీ మాసాంతములోగా ప్రారంభించుటకు నిశ్చయింపబడినది. నిజాంరాష్ట్రములందుండెడి జనులు యీబ్యాంకును తమదిగానే భావించుకొని దాని అభివృద్ధికి తోడ్పడగలరని ఆశగాను. ఇందుకొరకు వారలకిచ్చుటకు తీర్మానించబడినది. బందరులోను షేరు ౧కి రు ౧౦౦ వసూలు చేయబడినవి. ఇప్పుడీషేర్లను కొనదలచినవారు రు ౧౧౦ లు ఇచ్చెదమన్నను అమ్మువారు కనబడరు. అయినను హైదరాబాదు బ్రాంచిషేర్లు మామూలుధరకే [At par] యివ్వబడును షేరు ౧ కి ప్రస్తుతము రు. ౫౦ మాత్రమే వసూలు చేయబడును. [illegible] షేరు జాబితా ముగించబడును. యీబ్యాంకు అభివృద్ధి యీక్రింద కనుబరచిన పట్టీ వలన తెలియవగును.

| సంవత్సరము. | 1925 | 1926 | 1927 | 1928 | 1929 |
|---|---|---|---|---|---|
| చందాచేయబడిన మూలధనము. | 1 00,000 | 1,01,000 | 1,01.000 | 1,01,000 | 1,31 000 |
| వసూలుచేయబడిన మూలధనము, | 1,00,000 | 1,01,000 | 1,01.000 | 10 1,000 | 1,16,000 |
| రిజర్వుఫండు. | 1,100 | 2,700 | 3,900 | 5,400 | 11 000 |
| డిపాజిట్లు...... | 73,000 | 2,62,600 | 3 17 900 | 4 15 100 | 5,47400 |
| గవర్నమెంటు ప్రోనోట్లు వగయిరాలమీద పెట్టుబడులు. | 21 000 | 63,700 | 94800 | 1,18 600 | 1,36 700 |
| డివిడెండు. | 10% | 9% | 11% | 12% | 12% |
| వ్యాపారపు పెట్టుబడి, | 2,04,900 | 3,94,600 | 4 91,000 | 6 26,200 | 7,93,500 |

రావుబహద్దూరు శిష్టంబి హనుమంతరావు పంతులు
మేనేజింగు డైరెక్టరు
డి. యస్. శాస్త్రి ఎమ్. ఏ, బర్ ఎం. ఐ. బి.
సెక్రటరీ

ఇతర వివరములకు
ఏజంటు ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
877 రెసిడెన్సి రోడ్డు హైదరాబాదు అని
వ్రాసిన బడయగలరు.

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సం॥ ఆషాఢ బ॥
శనివారము

## స్వదేశీ

స్వదేశీయ మూడక్షరముల పదము భారత దేశమునందు వంగరాష్ట్ర విభజనము నాటి నుండి ప్రబోధముచున్నది. లోకమాన్య బాలగంగాధర తిలకు బోలు భారత జాతీయ నాయకులు ఈ యుద్యమము నెలకొల్పి స్థిరపరచియుండిరి. మరల కొన్ని సంవత్సరములు ఇద్యమము చల్లబడినను మహాత్మా గాంధీగారిచే నూతన విధానము పొంది ప్రస్తుతము ప్రతి పల్లెయందును సాగుచున్నది. ఈ యుద్యమమునకు రాజకీయములతో నేలాటి సంబంధము లేదు. స్వార్థ పోరాటము లసలే లేవు. ఇది [illegible] ఈ విషయమునే మద్రాసు నగరమున ప్రారంభింపబడిన స్వదేశీ వస్తు ప్రదర్శనము యొక్క ప్రారంభోత్సవ సంఘాధ్యక్షులగు డాక్టర్ యు. రామారావుగారు విశదీకరించి యున్నారు.

ఈ ప్రదర్శనము [illegible] నొసంగిన ఆచార్య ప్రఫుల్ల చంద్ర రాయిగారు చెప్పిన వాక్యములు భారతీయులు గమనింపదగియున్నవి. ముఖ్యముగ ఉన్నత విద్యకై తమ అమూల్య కాలము వ్యయపరచు విద్యార్థులు [illegible] చదువగలరని నేను కోరుచున్నాను. [illegible] సాధులు సూచించినట్లు కేవలము [illegible] వలన భారత దేశ దారిద్ర్యము తొలగజాలదు. ప్రజల క్షుద్బాధ తీరుటకు తగిన పరిశ్రమలును, తదితర సాధనములు నుండవలయును. ప్రస్తుతము కొన్ని పరిశ్రమలు మొలకలెత్తినమాట నిజమే. కాని వానివలన కొన్ని వేల ప్రజలకు మాత్రమే జీవనోపాధికి సహాయమగుచున్నది. కాని స్వతంత్ర జీవనము గడుపుటకు మార్గదర్శకము కాలేదు. గొప్ప పరిశ్రమ [illegible] లన్నియు విదేశీయుల హస్తముల యందున్నవి. కోట్లకొలది రూప్యముల విలువగల ముడిపదార్థములు విదేశముల కెగుమతి చేయబడుచున్నవి. [illegible] అనవసర వస్తుజాలములు స్వీకరించి భారతీయులు కోట్లకొలది ధనము గోల్పోవుచున్నారు. ఇదియే దారిద్ర్యమునకు కారణము. [illegible] అంటువ్యాధి క్రిములవలె ప్రజలను [illegible] చేయుచున్నవి. ప్రజలు విలాస వస్తువులకై అమితధనము విచ్చలవిడిగా వెచ్చించుచున్నారు. ధనవంతులగు [illegible] పోకులకై సర్వవ్యయము చేయు [illegible] చెప్పబడుచుండ, ఇక [illegible] చెప్పనేల! ఇట్టి విలాస వస్తువులు లేకపోయినను మానవజీవితము హాయిగా గడపవచ్చును. ఇందుకై వెచ్చించు ధనము దేశాభివృద్ధికరములగు ఇతర కార్యములకై వినియోగించవచ్చును. నూతన పరిశ్రమలు స్థాపించవచ్చును. పేదల ఉద్ధరించవచ్చును

ఇంతియకాక ఆచార్య రాయిగారు కొన్ని సంవత్సరముల నుండి భారతీయులలో కలిగిన ఉన్నత విద్యావ్యామోహము గూర్చి చక్కగ నుడివియున్నారు. దీనివలన నిరుద్యోగము అధికమగుచున్నట వట్టి భ్రాంతి. ఇందుకు బాధ్యులగువారి యుక్తాయుక్త వివేచనమును గూర్చి ఏమిచెప్పవలయునో మాకు దోచకున్నది. పైన చెప్పిన వ్యామోహమునకు ఫలితముగా వృత్తి లేని విద్యార్థుల సంఖ్య నెమ్మది పెరుగుచున్నది. అవివాహితుల సంఖ్య హెచ్చుచున్నది. ఈవిషయమున భారత దేశమునందలి వివిధ విశ్వవిద్యాలయాధికారులు గమనించవలసియున్నది. లేనిచో రాబోవు సంతతికి తీరని ముప్పు వాటిల్లగలదు.

ఆచార్య రాయిగారు చివరకు ఖద్దరు ప్రబోధనము గూర్చి సెలవిచ్చియున్నారు. యంత్రాలయములు సర్వజనులకు పని కల్పించజాలవనియు గ్రామములందుండు రైతులకును బీదవారలకును తీరుబడి కాలములలో ధనము సంపాదించుకొనుటకు రాట్నము అనుకూలముగ నుండునని వారు వ్రాసిరి. ఇదియే భారతీయులకు సన్మార్గమని యగు మహాత్మా గాంధిగారు ఉపదేశించు తారకమంత్రము. దీనిచేతనే సామాన్య సుఖములు కలుగునని వారి దృఢ విశ్వాసము. ఇరువది సంవత్సరముల తీవ్రప్రచారము వలన ప్రజలలో కొందరికి రాట్నము పై నమ్మకము జనించినది.

[illegible] ముఖ్యులగు [illegible] గారు స్వదేశీయ పరిశ్రమలభివృద్ధికై ప్రతి సంవత్సరము [illegible] యున్నారు. వివిధ పరిశ్రమల అభివృద్ధికై [illegible] అనుభవజ్ఞులు [illegible] చేయుచున్నారట. అదియెన్నడు అమలులోనికి వచ్చునో! ఏది [illegible] అమలు జరుపబడినచో దేశీయ పరిశ్రమలు అభివృద్ధి జెందుననుటలో ఆశ్చర్యమేమి!

## ఎల్. ఎస్. ఎ పరీక్షాఫలితములు

### మొదటి సంవత్సరము

ప్రథమశ్రేణిగా—[illegible], [illegible], [illegible], [illegible] కొమరయ్య

ద్వితీయశ్రేణిగా—[illegible], [illegible], [illegible], [illegible], [illegible]

### రెండవ సంవత్సరము [ఫైనల్]

ప్రథమశ్రేణిగా—[illegible], [illegible], [illegible], [illegible], [illegible] [illegible] ఖైదు

ద్వితీయశ్రేణిగా—[illegible] గోవిందరావు [illegible] మహమ్మదు [illegible]

## స్థానిక వార్తలు

### కారాగారములకు ప్రత్యేక స్థలము

మన ప్రభుత్వమువారు [illegible] కారాగారము [illegible] కారాగారము [illegible] ప్రత్యేకస్థలము [illegible]

### పశుపోషణము

[illegible] ధూమి [illegible] అంగీకరింపబడినది.

### [illegible] నాటక నిషేధము

[illegible] సంబంధించి [illegible] నిషేధించబడినది.

### [illegible] విచారణ

[illegible] ప్రభుత్వమువారు [illegible] తెలియుచున్నది.

### [illegible]శాలల యుద్యోగులు

ప్రస్తుతము [illegible] వారి పదవులపై [illegible] బడినది.

### వివేకవర్ధని పాఠశాల

[illegible] ఉత్తరువు [illegible] నిర్ణయింపబడినది.

### ఆరోగ్యోపన్యాసములు

[illegible]

౧. [illegible]

౨. [illegible] ప్రకారము

౩. [illegible] ప్రకారము

౪. [illegible]

### ఆదిలాబాదు జిల్లా

[illegible] ఏర్పాటు చేయబడినది.

### [illegible]

[illegible] వినియోగింపబడెను.

### [illegible] హాలు

[illegible]

### గౌరవ న్యాయాధికారి

[illegible] అంగీకరింపబడినది.

### ఆర్థిక [illegible]

[illegible] మంజూరు [illegible] బడినది

# భారత సమస్యా కాలమున కలకలము

## వివిధవార్తలు

### అ॥ భా॥ స్వదేశీసంఘము

భారతీయులందరును స్వదేశ వస్తువులనే వాడుటకై ప్రోత్సహించుటకుగాను అఖిలభారత స్వదేశీ సంఘము బొంబాయి నగరమునందు స్థాపింపబడినది. వీరేశలమునందు దొర వస్త్రముల పట్టి తయారుచేయుచున్నారు. ఇండియా కొరకు నౌక వస్త్రప్రదర్శనశాల కూడ నేర్పాటు చేయబడును.

### ఖుర్షీదుబాయిగారు

వీరు ఖాదీప్రచారము నిమిత్తము బొంబాయి, అలహాబాదు పట్నా కలకత్తా మద్రాసు నగరములకు బయలుదేరిరి.

### మహాత్ముని లేఖ

చెరసాలనుండి మహాత్ముడు దిగువలేఖ వ్రాసెను:—

"నేను బాగుగ నున్నాను. నేను ౩౫౦ బారల దారము రాట్నముపై తీయుచున్నాను. ఈ విషయముననే ప్రయత్నించుచున్నాను. నేను సర్వదా యెవరిగూర్చి విచారించుచున్నానో, ఎవరికి నే వ్రాయజాలకున్నానో, వారికి నా వాత్సల్యము తెలుపుడు."

ప్రస్తుతము మహాత్మజీ ౫౦౦ గజముల దారము తీయుచున్నారట. కాని వీలులో అలసట పొందుచున్నారట. అందుచే సులభాయాసముగ నుండునట్టి చిన్న రాట్నము పంపబడునని తెలియుచున్నది.

### కాంగ్రెసు నాయకులతో సంప్రతింపు

జయకర్ గారికిని డాక్టరు సప్రూగారికిని మహాత్మాగాంధీ మోతీలాలు నెహ్రూ జవహర్‌లాలు నెహ్రూగార్లతో జైలులో ప్రస్తుత రాజకీయ పరిస్థితులగూర్చి అభిప్రాయము గైకొనుటకు రాజప్రతినిధిగారనుజ్ఞ యిచ్చిరి.

### రౌండు టేబిల్ సభ

ఈ సభకు మూడు బ్రిటీషు రాజకీయ పక్షములనుండి ప్రతినిధులు వచ్చెదరని తెలియుచున్నది. భారత సమస్య విషయమున మెక్డొనాల్డుగారు ఇతర పక్షములవారికి లొంగిపోవుచున్నట్లు కన్పట్టుచున్నది.

### ఫోర్డు గారు

అమెరికాయందలి కోటీశ్వరుడును ప్రావీణ్యుడును అగు ఫోర్డుగారు ఇక ముందు తన శేషజీవితము విద్యాప్రచారమునకై వ్యయపరచనున్నారు.

### భూరిదానము

దినాజపూరు (కలకత్తా) లో గొప్ప మార్వాడీ వర్తకుల సర్ రామకృష్ణ డాల్మియాగారు బీహారు రాజపుత్రానా జాతీయసేవకు లక్షరూపాయల నొసగిరి.

### బి. కె. దత్తుగారు

ఢిల్లీ బాంబుకేసులో ద్వీపాంతరవాస శిక్ష విధింపబడిన వీరిని అండమానుదీవులకంపిరి.

### బీహారు నియంత

దీప నారాయణసింగుగారు తమ యావదాస్తిని పారిశ్రామిక విద్యకొరకు యిచ్చివేసిరి.

### జైలులలో గాంధీటోపీ ధరించరాదు

మద్రాసు ప్రభుత్వమువారు జైలులలో గాంధీ టోపీ ధరించరాదని ఆజ్ఞాపించియున్నారు. ఈ టోపీ ఒక రాజకీయ పక్షము యొక్క గుర్తుగ నుండుటచే దానిని ప్రోత్సహించరాదని సూచించిరి.

### విదేశ వస్త్ర విక్రయము

ఢిల్లీ వస్త్రసంఘ కార్యదర్శి మాంచెస్టర్ వాణిజ్య సంఘమునకు విదేశవస్త్రములు యెక్కువగ నిలువయున్నవనియు ఇప్పుడుకొనువారు లేరనియు భారత దేశమంతటను బహిష్కరించబడుచున్నవని లేఖ వ్రాసిరి.

### బొంబాయి మిల్లులు

బొంబాయి నగరమున ౨౮ మిల్లులు మూసివేయబడినవి. ౩౦ వేల కార్మికులు పనిలేక అల్లలాడుచున్నారు.

### పోలీసువారికి బహుమానము

మద్రాసు ప్రభుత్వమువారు సత్యాగ్రహోద్యమమునందు బాగుగ పనిచేసినవారికి ధనరూపమున బహుమానమిచ్చుటకు నిశ్చయించిరి.

### తిరువళ్లిక్కేణి కాల్పులు

ఈ విషయమున అనధికారుల సంఘము విచారణ సలిపి నివేదిక ప్రచురించెను. వీరు పోలీసువారి తుపాకి కాల్పుట అన్యాయమని అభిప్రాయపడుచున్నారు.

### శ్రీమతి కమలా నెహ్రూ

పండిత జవహర్‌లాలు నెహ్రూగారి సతీమణి కమలాదేవిగారు కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులుగ సుందరలాల్ గారిస్థానే నియమింపబడిరి.

### డాక్టరు మూంజీగారు

వీరిని చెరసాలనుండి ౧౬వ తేదిన విడిచిరి. వీరు తామ్ములనందు ప్రరహారి శుద్ధ సంఘము తీర్మానానుసారము జాతీయ పతాకము నెగురవేయుదురు.

### కాంగ్రెసు కార్యనిర్వాహక సభ

ఈసభ జూలై ౩౦ తేదిన బొంబాయినగరమున జరుగును. ప్రస్తుతము సభాకార్యాలయము అహమదాబాదునందు ఏర్పాటు చేయబడినది. వల్లభభాయి పటేలుగారు చార్జి గైకొనిరి.

### నిర్బంధ విధాన నిరసనము

సంయుక్త రాష్ట్రముల శాసనసభయందు కృష్ణపాల్ సింగుగారు ప్రస్తుతము ప్రభుత్వమువారవలంబించుచున్న నిర్బంధ విధానమును నిరసించుచు తీర్మానము తెచ్చిరి. ఆ సందర్భమున హోంమెంబరుగారు జరిగిన అత్యాచారములను నొప్పుకొనిరి. ఎట్టి ప్రతిఘటనము లేకయే తీర్మానము అంగీకరింపబడినది.

### అఫ్గనిస్తానములో కలరా

ఆఫ్గనిస్తానములో కలరా వ్యాపించినది. అచటికి వెళ్లువారు కోరజు, విస్తాన్, దద్దాప్, మార్గములగుండ పోవలయును. దద్దాప్‌లో రెండు దినములును, కోరిజు, విస్తాన్ క్వారంటైనులలో అయిదు దినములు ఉండవలయును.

### పటేలుగారి ప్రకటన

రాజప్రతినిధిగారి యుపన్యాసమువలన కాంగ్రెసువారు తమ కార్యక్రమములను మార్చుకొనవలసిన అవసరము లేదనియు రౌండు టేబిల్ సభకు పోవువారికి త్వరలోనే ఆశాభంగము కలుగుననియు, వల్లభభాయి పటేలుగారు ప్రకటించిరి.

### యంగ్ ఇండియా పత్రిక

ఈ పత్రికా ప్రెస్సు ప్రభుత్వమువారాక్రమించుకొనిన పిదప పెన్సిలు వ్రాతతో ప్రకటింపబడుచున్నది. భారతదేశమున గ్రామములు గోకర్లైనను, పెన్సిలు కాగితములు నుండువరకును ఈపత్రిక ప్రకటింపబడుచుండునని ప్రకాశకులు తెలుపుచున్నారు.

### చిట్టగాంగ్ అల్లరి విచారణ

ఈవిషయమున అనంతసింగ్ అను మందుగురు ఇతరులపైనను కేసు తేబడినది. ఈకేసు విచారణకై ప్రత్యేక న్యాయస్థానము ముగ్గురు న్యాయమూర్తులతో ఏర్పాటు చేయబడినది. ప్రభుత్వమువారి తరఫున ౧౫౦ మంది సాక్షులున్నారట.

### పత్రికా శాసనఫలితము

భారతశాసనసభ పత్రికాశాసనమువలన ౧౩౦ పత్రికలవద్దనుండి ధరావతు కోరబడెననియు ౬౧ నిలిచిపోయినవనియు వంగదేశమునందలి యేపత్రికనుండి ధరావతు కోరబడలేదనియు ప్రభుత్వమువారు ప్రకటించిరి.

### చావ్లాగారికి బహుమానము

భారతీయ ప్రథమ వైమానికుడగు చావ్లాగారికి ౧౦ వేలకొక విమానముగొని యిచ్చుటకు భారతశాసన సభాధ్యక్షులగు యాకూబ్ సాహెబ్ విన్నవింప రాజప్రతినిధిగారు వందరూపాయలచందా నొసంగిరి.

## సత్యాగ్రహోద్యమము

### బొంబాయి

ఈనగరమున జాతీయవారము సలుపబడినది. హంసామెహతాపతిగారు బహిరంగసభలో ఉపన్యసించుచు ప్రజల కాంగ్రెసు సభ్యులుగ జేయుటకును, విదేశగుడ్డల దుకాణముల వద్దను సారాయి దుకాణముల వద్దను పికెటింగ్ జారీయుంచుటకును ప్రబోధించిరి. మార్నిచేర్ దుకాణమునందు పికెటింగ్ చేయుచున్న ౨౫ వాలంటీర్లు అరెస్టు చేయబడిరి. ఇందు ౧౬ గురికి శిక్ష విధింపబడెను. ఘాట్కోపరు యూనియన్ లెంపువారలపై పోలీసువారు లాఠీప్రయోగించినారని పురపాలకసభ చేత చేయబడెను. సత్యాగ్రహోద్యమ ప్రారంభమునుండి ఈనెల ౧౫ వ తేదివరకు ౧౮౫౭ గురు అరెస్టు చేయబడిరి.

### అలహాబాదు

వాలంటీరులకు కొనశిక్ష లాగబడినవి. విముక్తులైన పండిత సుందరలాలుగారికి తొమ్మిది నెలలశిక్ష విధింపబడినది.

### లాహోరు

ఇంతవరకిచట సారాయి కొట్లవద్ద పికెటింగు సాగించుచున్న అరెస్టు చేయబడిన వాలంటీరుల సంఖ్య ౫౦౦. గురు వసీలను సభ్యులు అరెస్టు చేయబడిరి. పట్టణములోని విదేశవస్త్ర వ్యాపారులు కాంగ్రెసువారిచే ముద్రవేయించి విదేశగుడ్డల కట్టలు మూడునెలల వరకు అమ్మమని తీర్మానించిరి. జూలై నెల ౬ తేదివరకు పంజాబు రాష్ట్రమున మొత్తము ౨౨౩౦ గురు అరెస్టు చేయబడిరి. పెషావరు రానందు పన్నుల నిరాకరణమునకై ప్రయత్నించుచున్నందుకు ౧౪౦ మంది అరెస్టు చేయబడిరి.

### కలకత్తా

ప్రెసిడెన్సీ కాలేజివద్ద పికెటింగ్ చేయుచున్నవారిలో ౧౮ గురు అరెస్టు చేయబడిరి. రిపన్ కాలేజి ముందర విద్యార్థులు పికెటింగు చేయగ పోలీసువారు లాఠీలతో కొట్టి చెదర గొట్టిరి. మరికొందరు రాగ వారిలో ౧౮ గురు అరెస్టు చేయబడిరి. స్కాటిష్ చర్చి కాలేజీలకు ౭౦౦ మంది విద్యార్థులలో ౩౦ మంది మాత్రమే వచ్చిరి. పోలీసువారు కాంగ్రెసు కార్యాలయము, మరియు ఇతర కార్యాలయములను సోదా చూచిరి.

### పూసాద్

జోషిగారును ౧౯ వాలంటీరులును, అటవిశాసన ధిక్కారము నొనరించిరి. జోషిగారికి ౫ వారముల శిక్షయు వాలంటీరులకు ౪ వారముల శిక్ష విధింపబడెను.

### సతి లుక్మని గారు

శ్రీమతి లుక్మనిగారికి మొదట మేజిస్ట్రేటు కఠినశిక్ష విధించియుండెను. కాని ఇప్పుడు గవర్నరు కఠినశిక్ష తొలగించి ఏ. తరగతి ఖైదీలలో చేర్చెను.

### గుంటూరు

గుంటూరునందు గాంధీ టోపీలను ధరించిన వారిని అరెస్టు చేయుచునే యున్నారు. ఈ నెల ౧౮ వ తేదిన ఏలూరు కస్తూరి మహాశయులు గాంధీ టోపీల ధరించి పోలీసు స్టేషను ముందునుండి పోగ అరెస్టు చేయబడిరి.

### ఏలూరు

ఏలూరునందు ఇరువురు స్త్రీలు అరెస్టుచేయబడిరి. ఆరు నెలలశిక్ష విధింపబడెను.

### నెల్లూరు

నెల్లూరునందు పార్థసారథి అయ్యంగారు గృహమును కాంగ్రెసు కార్యాలయమును సోదా చేయబడెను. ఆయన గనుక వాలంటీరులచటనే అరెస్టు చేయబడిరి. గాంధీగారి యొక్కయు ఇతర దేశీయ నాయకుల యొక్కయు పటములు తీసివేయవలెను పోలీసువారు తీసికొన్ని యుండిరి.

### అటవీశాసనధిక్కారము

మధ్యరాష్ట్రమునందలి అటవీశాసనధిక్కారము ఈ నెల ౧౬ తేదినుండి విరమింపబడినది.

### శిక్షింపబడిన సత్యాగ్రహులు

భారత శాసనసభయందు హేగుగారు సత్యాగ్రహోద్యమమునందు ఏప్రిల్ ౬ వ తేదినుండి జూన్ ౧౫ వ తేది వరకు నిర్బంధింపబడిన వారి వివరములు దిగువ విధముగ తెలిపిరి.

| | |
|---|---|
| చెన్నరాష్ట్రము | ౧౭౨౯ |
| బొంబాయి | ౩౬౧ |
| వంగరాష్ట్రము | ౧౧౫౩ |
| సంయుక్తరాష్ట్రములు | ౪౯౩ |
| పంజాబు | ౭౬ |
| బర్మా | + |
| బీహారు, ఒరిస్సా | ౪౭౩ |
| మధ్యరాష్ట్రములు | ౧౦ |
| అస్సాం | ౪౦ |
| పశ్చిమోత్తర సరిహద్దు | ౯౧ |
| ఢిల్లీ | ౪౫ |
| మొత్తము | ౪౩౭౭ |

### పంజాబు

కాంగ్రెసు వారి లెక్క ప్రకారము పంజాబురాష్ట్రములో మొత్తము మూడువేల మంది అరెస్టు చేయబడిరి.

### వంగరాష్ట్ర శాసనోల్లంఘన సభాధ్యక్షులు

ఇంద్ర నారాయణ సేనుగుప్త గారికి సత్యాగ్రహ బులెటిన్ ప్రకటించినందులకు రెండు సంవత్సరముల కఠినశిక్ష విధింపబడినది.

### కాకినాడ

ఇచట ౧౪౪ సెక్షన్ ప్రయోగింప బడినది. గాంధీ టోపీ ధరించినందున కొందరిని అరెస్టు చేసిరి.

### బెజవాడ

లాలాజీ చౌకునందు జాతీయ పతాకము ఎగురవేయబడెను. పోలీసువారు కాంగ్రెసు శిబిరమును కాపలా కాయుచున్నారు.

### మధుర

కల్లు దుకాణముల వద్ద పికెటింగు చేయబడెను. ౧౧ రు అరెస్టు చేయబడిరి. పోలీసు వారు గుంపుపై లాఠీల ప్రయోగించి చెదరగొట్టిరి. కాని పాయంత్రము తుపాకుల ప్రేల్చిరి. ఎనమండ్రుగురికి గాయములు తగిలినవి.


గవర్నమెంటు హామీ

# రెండు లక్షలు

పూర్తియైనది

౧౯౨౯ సంవత్సరములో జారీకాబడిన పట్టాలు ౧౯ లక్షలు

తక్షణం మీజీవితములను మా కంపెనీలోనే

భీమా చేయండి

ఆంధ్ర యిన్సురెన్సు కంపెనీ, లిమిటెడు బందరు.



వైద్యరత్న పండిత డి. గోపాలచార్యుల వారి

రిజిస్టరుడు **జీవామృతము** వెల సీసా ౧ కి రు ౩-౮-౦

వీర్యవృద్ధికి, జననత్వములకు

జీవామృతము:—విలన నిప్ప దగను తలనొప్పి, అజీర్తి, యా పము, దగ్గు రక్తహీనత, గుండెలలో మంట, మెదడు బలహీనత, నరములు సడలుట, రక్త పరిశుద్ధత, బలహీనత పొందుట, నిద్రలేకుండుట, మున్నగు సమస్త రుగ్మతల నివారించుట జీవామృతము యొక్క దిట్టమైన సాధనము లేకొండు లేదు.

ఆయుర్వేదాశ్రమము

మదరాసు

151, గోవిందప్ప నాయకవీధి, తపాల పెట్టె 287. ఏజంట్లు:—డి రామకృష్ణా

ఫోను నెం 2191, తంతి విలాస్ "పండిత్" సికింద్రాబాదు నిజాం


# చాలెంజి రూపాయలు ౧౦౦౦

విక్టోరియా హోటలు సమీపమున గ్రిమర్ స్కూలు హాలులో గురువారము 10 వ జూలై ర వ సమాచేవరకు నుంచి ప్రతిదినము కలియుగ అభినవ ద్రోణుని రెండు ప్రదర్శనములు

టిక్కెట్ల వివరము:—

రు 1, అణాలు 8, 4, 2

# భారత సమస్య

## బ్రిటిష్ ప్రధానమంత్రి బ్రాక్వేగార్ల సంవాదము

## పార్లమెంటుసభ్యులగు బ్రాక్వే కొకటు గార్లను తాత్కాలికముగ సభనుండి తొలగించుట

ఈ నెల ౧౪ వ తేది కామన్సు సభలో భారతదేశ పరిస్థితుల గూర్చి ఫెన్నర్ బ్రాక్వేగారు చర్చించుటకు అనుమతి కోరిరి. ప్రధానమంత్రి యగు రాంసే మెక్డొనాల్డుగారు భారతదేశమునందలి పరిస్థితులు ఉపద్రవకరములుగ లేవని వాదించిరి. అంత బ్రాక్వేగారు పరిస్థితులు తీవ్రము మిశ్రమస్థితి యందున్న వనియు మన అభిప్రాయమును వెలిబుచ్చునంత మేని మన ధర్మమును త్యజించినవార మగుదుమనియు, ఆవేశముతో పలికిరి. అంత కొందరు సభ్యులు అధ్యక్షుని మాటకు విధేయత చూపనందున కలవరము చేయుచుండగి. ఇందుపైన ప్రధానమంత్రి బ్రాక్వేగారిని పార్లమెంటు సభనుండి తాత్కాలికముగ తొలగించితిమని ప్రకటించిరి.

పిమ్మట లెప్టులింగ్ కార్మికపక్ష సభ్యుడగు జాను బెకెట్ గారి చర్యనంతయు ఆక్షేపించెను. బల్లమీదనున్న దండమును బట్టుకొని సభనుండి వెడలపోవుచుండ కాపలివాడు దానిని అందుకొని పోలీసులకిచ్చెను. ప్రధానమంత్రి ఇతనిని కూడ పార్లమెంటునుండి తొలగించెను.

స్వతంత్ర కార్మిక పక్షమువారు భారతదేశ వారము ఆగస్టు నెల ౨౨, ౨౪ తేదులయందు జరుపుటకు గోరుచున్నారు. వీరు భారతదేశ స్వాతంత్ర్యము గూర్చి ప్రచారము చేయుచున్నారు.

### ఇండ్లు పడగొట్టుట

కూలిపోయిన యిండ్లుపడగొట్టుటకు ప్రతిసంవత్సరము రు ౫౦౦౦ లు బడ్జెటు [మునిసిపాలిటీ] లో చేర్చ పురపాలకుల సంఘమున కోరుట అంగీకరింపబడినది.

### సన్మానములు

మహబూబునగరమునందు నివసించెనగారు ౫౦౦౦ లును, పర్యాల మాధ్యమిక పాఠశాల వసతిగృహ నిర్మాణమునకు గాను రు ౭౩౦౦లును, అంగీకరింపబడినవి.

### అర్థికశాఖ సహాయ కార్యదర్శి

బర్క్ గారు చాలరోజులు సెలవు గైకొనుటచే వారి స్థానమున బొంబాయి వాస్తవ్యులగు తారాపూరుగా నియమింపబడిరి.

### కేంద్ర చెరశాలాధికారి

జెయిలీగారు వారి పదవిపై ధృవపరచబడిరి

### నాయబు కోత్వాలు

అబ్దుర్ రహిమాన్ ఖాన్ సా॥ సెలవునుండి తిరిగి వచ్చి పనిలో చేరిరి

### అడిషనల్ సెషన్సు జడ్జి

ఇంతవరకు షోలాపూరి యందుండిన వి మాకేగారు ఇనిస్పెక్టర్లు అడిషనల్ సెషన్సుజడ్జిగా నియమింపబడిరి


### ప్రకటన

యస్. యన్ రైల్వే భోనగిరి స్టేషన్ సమీపమున క్రొత్తగంజులో మడిగెలు. నెం ౫౮౦ బరుగల రెండు అంతస్థులుగల మూడు మడిగెలు అమ్ముటకుగాను సిద్ధముగా నున్నవి. కావలసినవారలు సికింద్రాబాదు మార్కెటు బజారులో రా॥ శ్రీ ముట్నూరినారాయణగారి దుకాణములో విచారింపవచ్చును.

**WANTED.**

Candidates desiring to [illegible] Government, Railway and Canal Departments, Ful particular on two annas stamp.

Apply to:—

Imperial Telegraph College, [illegible]

Delhi

## కథలు—"గిరి" గారు

కథలువ్రాయటం ఒక సరదా వాటిని చదవడంగూ నా నొక సరదా చదివి గ్రహించడం మరీసరదా ఆకథల్లోని పాత్రలను స్వంతానికి అన్వయించి చదవడం, ఇతరులకు చెరిచి వినిపించడం, అంతకన్న సెక్కుహు సరదా

ఈకథలు ఎన్నో విధాలుగా ఉంటాయి చిన్నకథలు, ఐగ్యోప్రికకథలు, సోషల్‌కథలు, అనువాదకథలు స్వకపోల కథలు ఇంకా ఎన్నో ఇలాంటివే ఉంటాయి ఉన్నవి

వీటిని వ్రాయటంలోనూ కొన్ని తెలివితేటలుండాలి అనగా ఒకరాజుండేను అతనికిద్దరు పెండ్లాలుండేవారంటె కథలుకావనే నామతం కొన్ని కథలలో చమత్కారముగా, సోషల్‌గా వ్రాసె కథలే అసలు నిజంగా కథలని నా యభిప్రాయం వీటిని వ్రాయటంలోని మునిమాణిక్యం నృసింహారావు, చింతాదీక్షితులు, గుడిపాటి వేంకటాచలం "గిరి" యనువారలే ధిట్టలని చెపవచ్చును

నరసింహారావుగారి గుంటూరు "ప్రయాణం" చదువుతే మనము నిజంగా గుంటూరు ప్రయాణమొనర్చినట్లే యుంటుంది దీక్షితుల వసూధిని నొక్కిచెప్పారు తిరిగొస్తే చదివినాకొద్దీ చదువుదామనిపిస్తోంది. ఎంత చదివినా అసలు తనివితీరట మేకష్టం. ఇక గుడిపాటి వేంకటాచలమో ప్రపంచి కథల నను పఠించి, లేక అపోకళ్లి ననుసరించి వ్రాసావంకే, ఏట్టి భాండప మురుసలియైనను ఏమాలనో దొంగతనంగా నూర్చోని చదువుతూ తన్నతా మరచడమే కాకుండా దగ్గరనున్న రాతి విగ్రహాన్నే "నాప్రేమసీ" యని పల్కుతారు. "గిరి" గారు మరొకరిని బెజవాడ దుర్గాకళామందిరానికి తీసికెళ్లి "పచ్చ చీరామె" దర్శనమిప్పించి "ప్రియుని ప్రేమను పిచ్చికెందికి తెస్తారు

నిజాంరాష్ట్రములోను ఆంధ్ర రాష్ట్రములోను కథలు వ్రాయమొదలెట్టింది మాడపాటి హనుమంతురావు పంతులుగారు వీరి కథలు నాబోటివారికి అనగా నేటికాలం వారికి కొంత రుచిగా కనుపించవు. కాని అందమైన భావములున్న పాఠకులు నాకు తెలియజేతురు గాక. అన్నంత మాత్రాన నేను పల్లికొంగుచ్ఛను చదవలేదని అనుకోకండి. అదీ చదివాను ఇదీఅలా "సుజాతలో" వచ్చు కథలూ చదివా. ఏదో నాభాగ్యం నాది. వారి తెన్ను వారిది. కాని "గిరి" కథలు అట్లాంటివి కావు. గ్రామ్యంలో వ్రాసినప్పటికీ వీరకథలు కండ్లకు కట్టినట్లుంటాయి అందలి భావసౌష్ఠవము అతిచిత్రము అందలి పాత్రలు కేవలము నేటి సువవమాజానికి చెందినట్లుంటాయి

"హలసీకాని" కథను చదివిన వారు ఈ కథకునికి హిందూ మహామ్మదీయ మయిత్రియనిన యెంత తీపియో తెలియగలరు "నటలుగారి ప్రతాపము" లో నున్న పటేండ్ల అల్లరి నిజంగా జనసామాన్యము ఒక్క పెట్టున మెచ్చుకొనేట్లుగా ఉన్నాయి.

సైజాము రాష్ట్రీ కథకులలో, మిన్నయని పేరుగాంచిన "గిరి" గారు ఇట్టులే జనసామాన్యమునకు అర్థమగు కథలు తమ సమాజశైలిలో వ్రాసి వారి కృతార్థతకు పాత్రులై, దేశసేవ, భాషాసేవ చేయుదురుగాక!

బహుళ ఈ "గిరి" గారు నామిత్రులేయయినచో వీరిని నేకలయభాగ్య మబ్బిన ప్రత్యేకముగా నేనే వీరినిట్టి కథలవ్రాయ ప్రోత్సహించి, తమ కథల గ్రంథరూపమున తేగోరెద.

"సత్యం"

## గాంధీటోపీ నిషేధింపబడినదా?

### జెన్నుగారి మూకీభావము ధర్టిలుగారి సూచన.

భారతదేశమున గాంధిటోపీని ధరించరాదని నిషేధించరా యని ఫెన్నరు బ్రాక్వేగారు ఇండియా మంత్రిగారిని కామన్సుసభలో ప్రశ్నించిరి

పత్రికలలో ప్రకటింపబడినదానికంటె ఎక్కువగా తనకేమియు తెలియదనియు షోలాపూరులో సైనికశాసనస మయమున కాంగ్రెసు చిహ్నములను ధరించరాదని ప్రకటించిరనియు బెన్నుగారు ప్రత్యుత్తరము నిచ్చిరి. గుంటూరుజిల్లాలో అధికారులు గాంధిటోపిని ధరించరాదని నిషేధించిరని ఫెన్నరు బ్రాక్వేగారు సూచించెను.

పత్రికలలో ఈవిషయమై చూచితిగాని ఇతర ప్రాతినికే సంగతులు తెలియదనెను.

అట్లగుచో గాంధిటోపిని ధరించరాదని నిషేధించిన ఉత్తరువుయొక్క నకలును సప్లయిజేతురని బ్రాక్వేగారు జెరియజేసిరి. నిరపాయమునకు గాంధిటోపిని ధరించినంత మాత్రాన ఇండియాలో బ్రిటిషు పరిపాలనమునకు ముప్పు కలుగునాయని యడుగుచు తన దగ్గరనున్న గాంధిటోపిని పైకెత్తియగా "ధరించుడు" "ధరించుడు" శబ్దము ప్రతిధ్వనించ మరికొందరు పరిహాసముగ నవ్వుచుండ బ్రాక్వేగారు నిలబడి గాంధిటోపిని ధరించెను.

గాంధిటోపిని నిషేధించుట అనవసరమని ఇండియా ప్రభుత్వమునకు తెలుపవలెనని ధర్టిలుగారు సూచింపగా బెన్నుగారు ప్రత్యుత్తరము నియలేదు.

## మోతిలాలుగారి సందేశము

### కాంగ్రెసుయు, వర్కింగ్ కమిటియు చిరస్థాయిగ నుండుగాక!

భారతజాతీయ మహాసభా ప్రధమ కార్యనిర్వాహకులగు పండిత మోతిలాలుగారు చెరసాలకేగుటకు పూర్వము దేశీయులకు దిగువ సందేశ మొసగిరి:—

స్వాతంత్ర్యముయొక్క నూరవపాలు విలువకూడమనము నొసంగలేము మనము యుత్సాహముతో ముందుకు నడువవలయును పోయినవారికొరకు చింతింపరాదు నేను కనున్న వారు వారిని మేలుచేయునట్లు చూడవలయును. అన్యాయమగు పేరులేని ఆర్డినెన్సుల నుల్లంఘించుటకై నేను ప్రబోధించితినని నన్ను శిక్షించిరి చెరసాలనుండి మరల వచ్చినపిమ్మట నేను ఇదేపని చేయుదును. ఇంతియ కాక ప్రతిభారతీయుని ఇట్టి ఆర్డినెన్సులను అన్యాయ చట్టములను ఉల్లంఘించుటకై కోరుచున్నాను. స్వాతంత్ర్యయుద్ధము తుదివరకు సాగుచుండవలయును ధైర్యముతో చేసిన పోరాటముయొక్క ఫలితము స్వాతంత్ర్య సంపాదనము దప్ప మరేమియు కాజాలదనిజ్ఞప్తియందుంచుకొనుడు సంయుక్త రాష్ట్రములయందు ప్రభుత్వమువారు కాంగ్రెసువర్కింగు కమిటీ చట్టవిరుద్ధమైనదని ప్రకటించిరి. ఈఆజ్ఞకొరకు మహాకెక్కించదగినది కాదు, భారతదేశమునందలి ఇతర ప్రాంతములలోనలె సంయుక్త రాష్ట్రములయందుకూడ కాంగ్రెసువర్కింగుకమిటి తనపనిని నిర్వహించుగాక ఇంతవరకుచేయబడినట్లేయు ముందుచేయబడినట్లేయు అనుజ్ఞల లెక్కించకుందుగాక! నమ్మకస్థానము చేరువరకెట్టి సంకోచమేకాని శాంతియేకాని నుండకుండుగాక! జాతీయమహాసభకార్యనిర్వాహక సభయును. చిరస్థాయిగానుండుగాత

### స్వదేశీ యూనిఫారములు

బొంబాయి శాసనసభయందు ప్రభుత్వమువారు యూనిఫారములు నిచ్చు యుద్యోగులకు స్వదేశీ బట్టల నిమ్మటకు తీర్మానింప బడినది




## ఆటో పిల్ బహార్ (రిజిష్టరు)

వాడబడిన వారందరిచే చాల గొప్ప గొప్పగా ప్రశంసింప బడినది.

౧/౨ ఔన్సు బుడ్డి ౧ కి ధర రూ ౨-౦-౦ వి. పి. ఖర్చులు రు ౦-౫-౦ ప్రత్యేకము.

౧/౪ „ „ ౧-౪-౦ „ „ ౦-౫-౦ „

శాంపిల్ బుడ్డి ౧ కి ధర రూ ౦-౨-౦




## కామినియా ఆయిల్ రిజిష్టర్డు

ఉన్న ప్రదేశములకెల్ల అమోఘమైన వాసన ద్రవ్యము. ఇది వెండ్రుకలు ఊడిపోకుండ కాపాడుచు, వాటియొక్క అభివృద్ధిని, సొగసును హెచ్చించును.

వేనవేల మంది దీనిని ఉపయోగించి, దీనిచే గలుగు అపారమైన అత్యద్భుత గుణమును గురించి చాల గొప్పగా పొగడి యున్నారు.

౧ బుడ్డి ధర రూ. ౧-౦-౦ పోస్టు ఖర్చు ౦-౫-౦ ప్రత్యేకము

„ „ ౨-౧౨-౦ „ ౦-౧౩-౦ „

హెచ్చరిక కామినియా ప్రతి పట్టణమున నమ్మును, గ్రామమునందును యుండును.

నాగరికపట్టణయందు ప్రతి దుకాణమునందు తప్పక దొరకును.

సోల్ ఏజంట్లు—ఆంగ్లో ఇండియను డ్రగ్గు అండు కెమికల్ కంపెనీ

హైద్రాబాదు ఏజంట్లు— ౨౨౩, జుమ్మామసీదు మార్కెటు, బొంబాయి,

ప్రాంజీ కుల్యాన్ మోఖేదాస్, అత్తరు వ్యాపారులు, చార్మినార్, హైద్రాబాద్.

**The Anglo Indian Drug & Chemical Co., BOMBAY.**



# హాస్యలత

## ముద్దు

ఒకకవి "ముద్దు" అను పేరిట ఒకపుస్తకము ప్రచురించెను. ఆప్రచురణ ప్రకటనము "ముద్దు అమూల్యమైనది వెల ౦-౮-౦ పలయువారు గ్రంథకర్తగారి దగ్గర దొరకును"

ఒకడు (గ్రంథకర్త యింటిదగ్గర) ఏమండోయి, యింట్లో ఉన్నారా?

గ్రంథకర్త భార్య — ఇంట్లో లేరు.

ఒకడు — పోనియ్యండి. ఎండణాలు తీసుకొని మీరు యిస్తుయిస్తారా?

## అసంగతి నీకెందుకు

ప్రయాణీకుడు — టికెట్ మాస్టరుగారూ నాకు ఒక టిక్కట్టు యివ్వండి?

మాస్టరు — ఏవూరు.

ప్రయా. — అసంగతి నీకెందుకయ్యా! నేను మావాళ్లకు చెప్పకుండా పారిపోతున్నాను. టిక్కట్టు తేవయ్యా?

మాష్టరు — సరే! డబ్బు తే.

ప్రయా — ఎంత?

మాష్టరు — అసంగతి నీకెందుకు.

## చిరంజీవి

ఒకడు — అయ్యా! శాస్త్రిగారూ నేను చిరంజీవిని గావలెనంటే ఏమి చెయ్యాలి?

శాస్త్రి — కాశీకై పుట్టినట్లాయెనా విష్ణుంతా "చిరంజీవి" యని పిలుస్తారు.

## ఒకటేమాట

వెంకయ్య — ఏమయ్యా! తిరిగి పెండ్లి ప్రయత్నము చేస్తున్నావట నీవయస్సెంత?

సుబ్బన్న — నా పై గాదండీ

వెంకయ్య — ౮ ఏండ్లక్రిందట మావూరు వచ్చినప్పుడు ముప్పై అన్నావే ఏది నిజమో

సుబ్బన్న — రెండూన్నూ నిజమే నేనెప్పుడూ ఒకటేమాట.

## సర్టిఫికెట్

జడ్జి — పాలసీదారుని వారసునకు సొమ్ము యివ్వవలెను.

పాలసీదారుడు — అయ్యా! నేను బ్రతికివుండగనే వారసునకు కట్టా యిస్తారండీ?

జడ్జి — నాస్నేహ్ను మాట్లాడకు నీవు చచ్చిపోయినట్లు వారసు డాక్టరు సర్టిఫికెటు తెచ్చినాడు కొబట్టి నీవు చచ్చిపోయినట్టే మాకు లెక్క.

## లెక్క

ఉపా: రాముడూ! నీదగ్గర ఎన్ని పంచదార బిళ్ళలు ఉన్నాయి

రాము. నాలుగండీ!

ఉపా: సరే రెండు వెంకన్న కిచ్చెయ్యి.

రాము యిచ్చానండీ!

ఉపా అయితే నాలుగులో రెండుపోతే నీదగ్గర ఎన్ని ఉన్నాయి.

రాము ఏమీ లేవండీ!

ఉపా మిగిలిన రెండు ఏంచేశావు.

రాము: యింకో [illegible] అంటున్నాను [illegible] తినేశానండీ!

## దొంగతనం

[illegible] పాటగింటిలో రూపాయి ఎత్తుకున్నావని కళ్ళి దాచింది.

పొరుగువారు — మీపిల్లడు మాయింట్లో రూపాయి ఎత్తుకెళ్ళాడు యిప్పించండి.

తల్లి. — అయ్యో! మాపిల్లవాడికి దొంగతనము చేతకాదు. ఊరుకోండి. మరునాడు యింట్లో చెంబు తీసుకపోయి పొరుగువారికి ఇచ్చినాడు.

తల్లి — అయ్యో, ఈచెంబు మాయింట్లో ఎత్తుకున్నది మీకు అమ్మేశాడా!

పొరుగువారు — మీపిల్లవాడికి దొంగతనం చేతకా

## సార్థకమైన పేరు

తండ్రి — పేరు సార్థకమైనట్లు చేసుకోవాలి, పేరు ఎందుకనుకున్నావు

కుమా — అందుకోసం వెళ్ళితే అవిడే కొట్టింది

తండ్రి — ఎందుకని

కుమా — వెంకమ్మగారు తలుపు కొంచెం లాగినా వు.

## కాశి


నారమ్మ. — సుబ్బమ్మగారు, కాశీలో ఏమివదలి పెట్టినారు.

సుబ్బమ్మ — ఇష్టమైనది వదలిపెట్టినాను,

నార. — ఇష్టమైనది ఏమిటి?

సుబ్బ — ఆడదానికి ఇష్టమైనది ఏమున్నది మొగుడే కా

నార — అయితే మీఆయనను విడిచిపెట్టినట్టన్నా?

మా వద్ద పోర్మోనియములు క్యామెరాలు గిడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫొటోగ్రాఫు సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

వి పి గా బంపబడును.

వ ఱ యు వా రి కి

బి. జి. చిమల్గీకర్ గౌలిగూడెం



పుత్లీబావి హైద్రాబాదు

సిద్ధమైనవి

క్యాలెండరు ౧౩

ఖుబాయియ్యాతులు

౧౦౦ కి—

రు ౩-౦-౦లు

ఇదివరలో ఆర్డరిచ్చినవారికి అందకుండా యెగిరిపోయినవి. వెంటనే ఆర్డరిచ్చిన గాని చిక్కనేరవు.

గోలకొండ ప్రెస్, హైదరాబాదు

కేసరి-రత్న త్రయము.

లోధ్ర

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బహిష్టు [illegible], బహిష్టు కాకుండుట, అతిబహిష్టు, [illegible], [illegible], కుసుమరోగము, సంతానహీనత రక్తహీనత, మలబద్ధకము, [illegible] ము, [illegible] ఆకాష్టు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులకు కుదుర్చును.

పెద్దబుడ్డి రు ౨-౦-౦. చిన్నది రు 1-10-0.

అమృత

రక్తశుద్ధి ద్రావకము.

అధిక రక్తహీనత మలబద్ధకము, అజీర్ణము, [illegible], పాండురోగము, మేహవ్రణములు, సుఖసంకటములు, [illegible] కడుపులో మంట మొదలగువ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

పెద్దబుడ్డి రు 2-0-0. చిన్నది రు 1-10-0.

అర్క

జ్వరనివారిణి. బుడ్డి 1-8 రూ. 1-8-0

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల.

K sari kuterum Egmore, Ma.

# సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా

## లిమిటెడు

హెడ్ ఆఫీసు:—బొంబాయి

ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు:—హైదరాబాద, సికింద్రాబాద

కరెంటు డిపాజిట్సు:—లెక్కలు కల్లాను, రూపాయలలోను హాలీసిక్కాముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తము ఇవ్వబడును. ఎవరైనను రెండు నామముల యందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్సు:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ సిక్కముల యందును యుండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు 3½ రూపాయలివ్వబడును. చెల్లుబడి మొత్తముకు సం॥నకు నూటికి 4 రూ॥ వడ్డీ ఎవరైనా రెండు నామముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్స్డ డిపాజిట్సు:—

నిలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమువరకైనను నుంచుకొనవచ్చును. ఇవి రెండు విధములు నామముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

గోల్డు, సిల్వర్ డ్రాఫ్టులు, హ్యాసి క్రెడిట్లు:—

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును.

ట్రావలింగ్ డ్రాఫ్టులు కింద్రానికి ప్రామిసరీలు:

నేరుగా హైదరాబాద నుండి ముఖ్యముగా చేయబడును.

బంగారు కడ్డీలు: 10 తులములు లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తి గారిముద్రలు కలవి అమ్మబడును.

సేఫ్ డిపాజిట్: ముద్రవేసిన పంపిన సైకములను జమానతులను జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. దాని మీద వడ్డీ రాబట్టబడును.

ప్రతీ విధమైన బ్యాంకు కార్యము జరుపబడును.

---

## ప్రకటన

పలువిధములైన ఇనుప సామానులు, కర్ర సామానులు, గ్రాము సామానులు బల్లలు, కుర్చీలు మొదలగునవి కావలసిన వస్తువుల వేలము వేయునేర్పాటు చేసినారము. ఇంతియేగాక తోటలు, ఇండ్లు, ముస్లిముల వాటిని విక్రయించి ఇవ్వగలము. వలువురు కోరుటచేవారి సౌకర్యార్థమై కొసి డెస్సి రోడ్ లోని ప్రొమాటు బ్రదర్సు మోటారుగేజుల గృహమువద్ద, అనగా ఎక్సెల్సియర్ సినిమా సమీపమున మాశాఖ నేర్పాటు చేసినారము. పలురకముల సామానులు కొనదలచిన వారు మా ఆఫీసునకు దయచేయుడు.

రహీంబక్షఖాన్ అండు కంపెనీ

సైఫాబాదు, రెసిడెన్సి హైద్రాబాద దక్కన్,

18-6.30
17-7-31

Rahim Baksh Khan & Co

---

**DECCAN HAIR OIL**

## దక్కన్ హెయిరాయిల్ కంపెనీ హైదరాబాదు

దేశమునందు తయారుచేయ ప్రారంభించిన పరి శ్రమాలయ మిదియే మొట్టమొదటిది.

ఈ పరిశ్రమాలయము నందే వస్తువులు తయారు చేయబడినవి.

దక్కన్ హెయిరాయిల్ ౧ సీసా దక్కన్ హెయిరాయిల్ ౧ పెద్ద సీసా హెయిరాయిల్ ౧—౮—౦. దక్కన్ బ్రిలియాంటైన్ ౦—౧౨—౦. ఐటో దక్కన్ పౌడర్ ౧—౮—౦.

కస్తూరి దేశీయ అత్తరు ౧ తొలాకు ౧ రు వాసా దేశీయ అత్తరు ౧/౨ తొలాకు ౦ ౮. మల్లెపూవుల దేశీయ అత్తరు ౧/౨ తొలాకు ౦ ౮ నటవెర్ దేశీయ అత్తరు ౧/౨ తొలాకు ౦ ౮ ౦

వెటువెజా ఇంగ్లీషు ౧ తొలాకు ౦ ౩ సెంటు జాస్మిన్ ఇంగ్లీషు ౧ సీసాకు ౦ ౨.

మా కంపెని వస్తువులు కొనునప్పుడు ప్యాకింగు, లేబిలుపై మా కంపెనీ పేరు లేక మామార్కా చూచుకొనుడు. పరిశ్రమాలయము నుండియు గూడా అర్డరుల సప్లయి చేయబడును.

---

# TO LET

---

## మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరు కొను చుండును. నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను అట్టి ఆరోగ్యమునకై

## ఆతంకనిగ్రహ మాత్రలు

వాడుడు. వేనవేల ప్రజలు వీని శ్రేష్ఠ్యము ననుభవించుచున్నారు. ఒక సారి వాడి మానిన గాని మీకు బోధపడదు. ౩౨ మాత్రలుగల డబ్బీ ౧ కి ౧—౦—౦ వివరములకు ఉచితముగా పంపబడు పుస్తకమును గాంచండి

పలయునారు:—

ఆతంకనిగ్రహ ఫార్మసీ

ఆర్. బ్రాంచి మద్రాసు,

ఏజంటు:—N. ఐక్సారాం.

[illegible]

---

## ఆంధ్ర బుక్కు డిపో

| | |
|---|---|
| స్వాతంత్ర్య ప్రభుత్వం సం॥ | 4_12_0 |
| సమదర్శి ఆంధ్రపత్రిక సం॥చందా | 5_15_0 |
| కృష్ణా పత్రిక సం॥ చందా | 4_12_ |
| సువైద్య దీపికపుస్తకం | 2_8_0 |
| సౌందర్య, ధర్మశాస్త్రము. | 7_8_0 |
| నిత్యానుసంధానము టీకా తాత్పర్యము, | 5_2_0 |
| మెంటర బాలకోరిక సమాజ సావిత్రి | 1_0_0 |
| ఆత్మకథ మహాత్మా గాంధీగారిజీవితము | 1_1_0 |

ఆంధ్ర వాఙ్మయ మాసిక, ముద్రిత

ముద్రిత గ్రంథముల పట్టిక 3_12_0

ఇంకను ఇంగ్లీషు, ఉర్దూ, స్కూలు పుస్తకములును, సమస్త గ్రంథములును దొరుకును పుస్తకములను వి పి గా పంపగోరువారు ముందు మనియార్డరు ద్వారా పంపవలెను. పుస్తకములకు వ్రాయువారు జవాబుకొస్తు వ్రాయవలయును.

నా గౌరీశంకరవర్మ అండు కో

666 రెసిడెన్సి, పెద్దగడియారం చౌరస్తా దగ్గర హైదరాబాదు (దక్కన్)

---

## కాలేరు క్రిష్టయ్య అండు బ్రదర్సు

శ్రీ క్రిష్ణా సోప ఫ్యాక్టరీ

సికింద్రాబాదు

సబ్బులు. స్వదేశ సబ్బులు!! సబ్బులు

నిజాము రాష్ట్రమునందు స్వదేశ పరిశ్రమలను ప్రోత్సాహపరచుటకై స్థాపింపబడినది. దీనికి పోవుటయందు విదేశ సబ్బులకు మించినవి

శ్రీరామ సోపు, లక్ష్మీ, సన్ బ్రయిటు, మార్బలయిటు, దక్కను కోవర్, కారు సబ్బులు ముఖ్యమయినవి.

కాలేరు క్రిష్టయ్య అండ్ బ్రదర్సు. ఇని రకముల నిప్పు పెట్టెలు, సిగరెట్లు, సిప్పరమెంట్లు, బిస్కట్లు తేయాకు, అక్కు, క్యాకిన్, దారము, పటాసులు, మొదలగు సామానులు దొరకును.

Caler Kristayya & Sons


---



## క్రొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పువ్వు విత్తనము అమ్మబడును. మరియు తోటల గుత్తింపుపనులకు విచ్చేదము. ధరల పట్టీక ఉచితముగా పంపబడును.

ఎం. ఆర్. కృష్ణస్వామయ్య ఎస్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్) తోట వ్యవసాయ విద్యాలయం, పొయిసిటి హార్టికల్చరల్, కలెక్టరు బ్యాంక్ దగ్గర రెసిడెన్సి పెద్దపోలీసు-సిక్కాపేట హైదరాబాదు దక్కన్




## పంచముల చరిత్ర

గ్రంథకర్త:—

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య

జి. యస్. బి. సరస్వతీ స్వాములు

పుటలు:—౭౪ వెల ౪ అణాలు

పూర్వాచారులు, సంఘ సంస్కారులు ఉభయులు చదువవలసిన గ్రంథము.

గ్రంథములు ౨౦౦ ప్రతులే ముద్రించినాము. మరల ముద్రించ దలచలేదు. వెంటనే తెప్పించుకొనుడు.

మేనేజరు

గోలకొండపత్రిక

హైద్రాబాదు దక్కను.

## బ్రాహ్మణ సుదర్శన హోటలు

**(Sudershan Hotel)**

అఫ్జల్ గంజు హైద్రాబాద

విశాలమైన గదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెటులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్ని యు విశదము కాగలవు. ధరలు అతి చౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

## గోలకొండ పత్రిక

ఏజంట్లు

1 బి. ఎస్. సెట్టి అండు కోరసిడెన్సీబజారు
2 నా. గౌరీశంకరవర్మ
3 —లాను బి పురోహిత్
4 డి. యస్. మెహతా } గౌలిగూడ
ఘత్తరు మసీదు ఎదుట

## డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౯ అణాలు

ఎల్ల చోటులయందును దొరకును.

K. T, DONGRE & Co,
GIRIGAUM, BOMBAY

## గోలకొండ పత్రిక

త్రూపు బజారు హైద్రాబాదు దక్కను

సంవత్సరము చందా

| | | |
|---|---|---|
| | రు | ౭—౦—౦ |
| అర్ధ | ,, | ౩—౧౨—౦ |
| విడి పత్రిక | | ౦—౧—౪ |




## అమృతాంజనము

తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు పక్షవాతము బెణుకులు, తీపులు, వాపులు అను గోలకొండకు వజ్రాయుధము

అమృతాంజనము డిపో

మద్రాసు బొంబాయి


...nted and Published by G. Ramakrishna Reddy at Golc... Hyderabad, Dn. Editor K. Balakrishn...